జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | సోమవారం 13 జనవరి 2025 | సంపుటి : 15 | సంచిక : 287 | వెల: రూ.5 | పేజీలు: 08

RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



# తగ్గేదిలే!



- హైటెక్ సెటప్‌తో స్టేడియం తలపించేలా బరులు
- కోట్లలో కోళ్ల పందేలు
- సంక్రాంతి సందడి జోరందకుంది
- తగ్గేదేలా అనే రేంజ్‌లో హైటెక్ బరులను సిద్ధం
- ఎవరు ఔనన్నా కాదన్నా కొక్కొరోకో పందాలాట ఆగేదేలేదంటున్నారు.
- సంప్రదాయం కోసమే పందాంటున్నారు పందెంరాయుళ్లు
- ఆంధ్రాలో జరుగుతున్న కోడి పందాలకు తెలంగాణ నుంచి బరిలోకి దిగుతున్న వైనం

**ఏలూరు / హైదరాబాద్**

సంక్రాంతి సందడి జోరందకుంది. తగ్గేదేలా అనే రేంజ్ లో హైటెక్ బరులను సిద్ధం చేస్తున్నారు. కోర్టు ఆదేశాలతో బరులపై కొరడా ఝులిపిస్తున్నారు పోలీసులు. ఎవరు ఔనన్నా కాదన్నా కొక్కొరోకో పందాలాట ఆగేదేలేదం టున్నారు. ఏకంగా స్టేడియాన్ని తలపించేలా హంగు ఆర్భాలు చేస్తున్నారు. వానొచ్చినా సరే ఆట కొనసాగేలా రూఫ్ టాప్ బరి చుట్టూరా స్క్రీన్లు లైవ్ - మిగతా3లో



## పాలనకు ఎలక్షన్ కోడ్ ఆటంకం అనడం తప్పు

- దానివల్లే స్వేచ్ఛాయుత ఎన్నికలు!
- ఎన్నికల కోడ్‌ను తప్పుపట్టడం సరికాదన్న ఎన్నికల సంఘం
- దానివల్లే స్వేచ్ఛాయుత ఎన్నికలు జరుగుతాయని వెల్లడి
- 2023 మార్చిలోనే లా కమిషన్‌కు తెలిపిన ఈసీ

2047 నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్‌గా

# తెలుగు ప్రజలు

- సంక్రాంతి.. అందరి కుటుంబాల్లో వెలుగు నింపాలి
- ఆర్థిక అసమానతలు ఉండకూడదు
- అందుకే పీ4 విధానం అమలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్
- పర్యావరణహిత ప్రాజెక్టులను రాష్ట్రంలో ప్రోత్సహిస్తాం
- సూర్యఘర్ కుసుమ్ ద్వారా ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సాహకాలు ఇస్తున్నాం



**అమరావతి/తిరుపతి**

ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 విధానం తోడ్పడుతుందనీ సీఎం చంద్రబాబు అన్నారు. మనం బాగుండాలి...మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి... అప్పుడే నిజమైన పండుగ అంటూ చంద్రబాబు వ్యాఖ్య. జన్మభూమి స్ఫూర్తితో పీ4 విధానం లో భాగస్వాములు అవ్వాలని రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారికి ముఖ్యమంత్రి పిలుపు. పీ4 అమలుకు సంక్రాంతి పండుగ వేదికగా తొలి అడుగు పడాలని ఆకాంక్షిస్తూ పీ4 విధానంపై ప్రకటన. ప్రజలనుంచి సూచనలు, సలహాలు, అనుభవాలు స్వీకరిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి, తెలుగు రాష్ట్రాల ప్రజలకు, దేశవిదేశాల నుంచి జన్మభూమికి వచ్చి బంధుమిత్రుల తో సంక్రాంతి పండుగ జరుపుకుంటున్న - మిగతా3లో



ట్రంప్ ప్రమాణస్వీకారానికి

## ఎస్.జైశంకర్

- డొనాల్డ్ ఎస్.ట్రంప్ ప్రమాణస్వీకారానికి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భారత్ తరఫున హాజరవుతున్నారు
- అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ ఎన్నిక కావడం ఇది రెండోసారి
- ఆ దేశ 45వ అధ్యక్షుడిగా 2017 జనవరి నుంచి 2021 జనవరి వరకూ ఆయన తొలిసారి పగ్గాలు చేపట్టారు.

# వైసీపీ కంటే మేమే బెస్ట్

- డిప్యూటీ సీఎం పవన్ సంచలన ట్వీట్..
- ఇప్పటికే రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం, పారిశ్రామిక వాడలు సహా అనేక ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది
- ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో లక్షల కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులుగా వస్తున్నాయి
- ఇక పోలవరం ప్రాజెక్టు పనులు సైతం ఊపందుకున్నాయి.



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతోంది. ఇప్పటికే రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం, పారిశ్రామిక వాడలు సహా అనేక ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో లక్షల కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులుగా వస్తున్నాయి. ఇటీవల విశాఖపట్నం వేదికగా రూ. 2.08 లక్షల కోట్ల పనులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మరోవైపు అమరావతి నిర్మాణానికి సంబంధించిన వివిధ పనులకు సైతం చంద్రబాబు సర్కార్ టెండర్లు ఆహ్వానించింది. ఇక పోలవరం ప్రాజెక్టు పనులు సైతం ఊపందుకున్నాయి. కాగా, గత ఐదేళ్లపాటు వైసీపీ హయాంలో ఏపీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండిపోయింది. - మిగతా3లో


## వేరే వారికి పుట్టిన బిడ్డ.. తన బిడ్డగా చెప్పుకొంటుంది

- 2018లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టు వచ్చింది
- అయితే ఈ ప్రాజెక్ట్ తమ పాలనలో వచ్చిందంటూ వైసీపీ అసత్య ప్రచారం చేస్తోంది
- వైసీపీ తీరు ఎలాం ఉందంటే.. వేరే వారికి పుట్టిన బిడ్డను కూడా తన బిడ్డ అని చెప్పుకొనే చందంగా ఉంది



**పాలకొల్లు**

గత జగన్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని రద్దు చేసిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. తద్వారా పేద, మధ్య తరగతి వర్గాలను వైద్యం నుంచి దూరం చేసిందంటూ ఆ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని - మిగతా3లో



## ఛత్తీస్‌గఢ్‌లోని భారీ ఎన్‌కౌంటర్

- ముగ్గురు నక్సల్స్ హతం
- ఈ ఏడాది ఇంతవరకూ 12 మంది నక్సల్స్ హతం
- ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలను కూడా ఘటనా స్థలి నుంచి స్వాధీనం

# తగ్గేదిలే!



-మొదటిపేజీ తరువాయి

టెలికాస్ట్.. లైటింగ్ స్టేజ్..అదిరేటి సౌండ్ సిస్టమ్.. ఇలా ఒకటా రెండా ఈసారి సంక్రాంతి సంబరాలకు కళ్లు చెదిరే ఎఫెక్ట్ ఇస్తున్నారు. కోట్లలో సిరులు కురిపించే పందాల కోసం లక్షలకు లక్షలు ఖర్చు చేసి బరులు సిద్ధంచేసేశారు. కోడి పందాలు లేకపోతే అది సంక్రాంతి కాదంటున్నారు నిర్వాహకులు. సంప్రదాయం కోసమే పందాంటున్నారు పందెంరాయుళ్లు . ఇదంతా ఒకవైపు. మరోవైపు బరి తెగిస్తే బెండు తీస్తామని పోలీసులు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పందెం బరులపై నిఘా పెంచారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో బరులపై పోలీసలు మెరుపు దాడులు చేస్తున్నారు. కోడి పందాలను అడ్డుకోవాలని ఓ మహిళ కోర్టును ఆశ్రయించారు. గతంలో జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఆ ప్రకారం బరులను ధ్వంసం చేస్తున్నారు పోలీసులు.

పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పల్లెపల్లెన ప్రచారం చేస్తున్నారు పోలీసులు. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా బరులను గుర్తించి ధ్వంసం చేస్తున్నారు. పందాలు లేకపోతే అది పండగే కాదని నిర్వాహకులు బరి గీస్తున్నారు. ఎట్ట పరిస్థితుల్లో పందాలు జరగనివ్వమంటున్నారు పోలీసులు. ఓ వైపు పోలీసులు హెచ్చరిస్తోన్న సరే పందెం రాయుళ్లు మాత్రం తగ్గేదిలే అంటూ బరుల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

సంక్రాంతి వచ్చిదంటే చాలు.. ఆంధ్రాలో కోడి పందాల హడావుడి మొదలైపోతుంది. ముఖ్యంగా.. కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల్లో ఈ హంగామా పీక్స్‌లో ఉంటుంది. బరిలోని పందెం కోళ్లది గెలుపు కోసం పోరాటమైతే.. పందెం రాయుళ్లది పరువు కోసం ఆరాటం. వేలాది మంది కవ్వింపులు, కేరింతల మధ్య భీకర యుద్ధమే జరుగుతుంది. ఇదంతా.. పరువు ప్రతిష్టలకు, పౌరుష రోషాలకు సంబంధించిన రణం. అంత హీట్ ఉంటుంది కాబట్టే.. ఈ పందెం పుంజుల పందాల ముందు.. గుర్రపు పందాలు కూడా బలాదూర్ అంటారు.అయితే.. కోడి పందాలంటే.. బరిలో రెండు పుంజులు పోట్లాడటం కాదు. వేల కోట్లు చేతులు మారడం కూడా! ఎస్.. కొబ్బరి తోటల్లో జరిగే ఈ కోళ్ల యుద్ధాన్ని చూసి.. జబ్బలు, తొడలు చరుచుకునే పందెంరాయుళ్లు ఎందరో ఉన్నారు. గల్లా పెట్టెల్లోని.. నోట్ల కట్టలు.. కట్టలు తెంచుకొని బరుల్లోకి వచ్చేస్తాయి. కత్తి కట్టిన కోడి.. అవతలి పుంజును పడగొట్టిన ప్రతిసారీ.. పందెంరాయుళ్ల చేతులు మీసాల్ని మెలేస్తాయి. ప్రతి పందెం రౌండ్‌కి.. నోట్లు వర్షంలా కురుస్తాయి.సంక్రాంతి కోడి పందాలంటే.. పుంజుల పౌరుషాలే కాదు.. చేతులు మారే కోట్ల కట్టలు కూడా! ఓ పందెం దెబ్బకు ఒకరు గరీబుగా మారిపోతే.. మరో పందెంలో.. గరీబే గద్దెనెక్కుతాడు. బరిలో దిగాక కోడి తేడా కొడితే.. జీవితాలే తారుమారైపోతాయి. దెబ్బకు అదృష్ట రేఖ.. దురదృష్టరేఖగా మారిపోతుంది. ఇవన్నీ తెలిసే.. పందెంరాయుళ్లు తొడగట్టి మరీ కొబ్బరితోటల్లోకి వెళ్తారు. తమ పుంజుని బరిలోకి దించుతారు. కొందరైతే.. ఆస్తుల్ని అమ్ముకొని మరీ పందాలు కాస్తారు. మెడలో పులి గోరు చైన్లు, వేళ్ల నిండా ఉంగరాలు, చేతులకు బ్రాస్‌లెట్లతో వచ్చినోళ్లు కూడా.. చివరికి ఒట్టి చేతులతో వెనుదిరుగుతారు. అయినాసరే.. సంక్రాంతి కోడి పందాలకు ఉండే క్రేజే వేరు. ఆంధ్రాలో అదో సంప్రదాయం. అంతకుమించిన సంబరం. అందుకే.. సంక్రాంతి సమయానికి.. అంతా ఊళ్లలో వాలిపోతారు. పందెం బరుల్లో దిగిపోతారు. ఆంధ్రాలో సంక్రాంతి కోడి పందాల్లో పాల్గొనడం.. అంత చిన్న విషయం ఏమీ కాదు. జేబులో వందో వెయ్యో పెట్టుకొని వెళితే.. అక్కడ పందెం కోడి కాదు కదా.. పందాలు చూస్తూ తినేందుకు చికెన్ పకోడీ కూడా రాదు. పందెంలో పుంజుని దించాలంటే.. ఏకంగా డబ్బు సంచులే తీసుకెళ్లాలి. బరుల్ని ఏర్పాటు చేసే చోటుని బట్టి.. పందెం బీటు మారుతుంటుంది. ఒక్కో కోడి పందెం 5 వేల నుంచి మొదలై.. 5 లక్షలు, 10 లక్షల దాకా ఉంటుంది. కేవలం.. ఆంధ్రా వాళ్లే కాదు.. హైదరాబాద్, చెన్నై నుంచి కూడా పందెం రాయుళ్లు డబ్బు సంచులతో వచ్చి మరీ బరుల్లో తొడగొడతారు. వాళ్లకు తగ్గట్లుగా.. అదృష్టం కలిసొచ్చి.. వాళ్ల పుంజు కూడా బరిలో తొడగొడితే.. మరో 2, 3 డబ్బు సంచులతో ఊరెళ్తారు. లేకపోతే.. తెచ్చింది కూడా పోగొట్టుకొని.. వట్టి చేతులతో వెనుదిరుగుతారు.కొన్నాళ్ల క్రితం వరకు.. ఏపీలో కోడి పందాలంటే.. వేలు, లక్షల్లోనే జరిగేవి. కానీ.. ఇప్పుడు లక్షల్లో పందెం కాయడం కామనైపోయింది. కొన్ని చోట్ల.. అరుదైన పుంజులపై కోటి రూపాయల పందెం కూడా నడుస్తోంది. ఈ స్థాయిలో పందాలు నిర్వహిస్తున్నారు కాబట్టే.. వేల కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయ్. ఇదంతా.. జస్ట్ వారం గ్యాప్‌లోనే. సాధారణంగానే.. గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కోడి పందాలపై దాదాపు 3 వేల కోట్లకు పైనే చేతులు మారతాయనే లెక్కలున్నాయ్. ఈసారి.. ఆ బెట్టింగ్‌లు 6 వేల కోట్ల దాకా వెళ్లొచ్చనే అంచనాలున్నాయి.కొన్ని క్షణాల్లోనే తేలిపోయే కోడి పందాల కోసం.. కోట్లు తగలేయడమేంటి? వేల కోట్ల పందాలు కాయడమేంటనే వాదనలు వినిపిస్తుండొచ్చు. కానీ.. అక్కడ సీన్ మరోలా ఉంటుంది. కోడి పందాల్లో పాల్గొనడం దగ్గర్నుంచి.. పందెంలో పుంజుని గెలిపించుకోవడం దాకా.. ప్రతి సీన్ ప్రతిష్ఠాత్మకమే. అందుకే.. లక్షలు, కోట్లలోకి వెళ్లిపోతాయ్ పందాలు. చివరికి.. విదేశాల్లో సెటిలైనోళ్లు కూడా సంక్రాంతికి సొంతూళ్లకు వచ్చి పందాలు కాస్తుంటారంటే.. పరిస్థితులు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కేవలం కొన్ని నిమిషాల్లోనే.. లక్షలు ఆవిరైపోతున్నా అస్సలు తగ్గరు. బ్యాంక్ బ్యాలెన్స్ ఖాళీ అయ్యే దాకా.. బరి నుంచి కదలరు.ఇప్పటికే.. ఏపీలో కోళ్ల పందాల కోసం భారీ స్థాయిలో బరులు సిద్ధమైపోయాయి. పందెం కోళ్లు కూడా సంక్రాంతి సమరానికి సై అంటే సై అంటున్నాయి. వేల కోట్ల రూపాయలు.. చేతులు మారేందుకు రెడీగా ఉన్నాయి. ఈసారి ఒక్కో జిల్లాలో కనీసం 600 కోట్లకు పైనే పందాలు జరుగుతాయనే అంచనాలున్నాయి. ఇంతకుముందుతో పోలిస్తే.. ఈసారి కోడి పందాలు జోరుగా సాగే అవకాశం ఉందంటున్నారు.సంక్రాంతికి వారం ముందు నుంచే.. కోడి పందాల హడావుడి మొదలైపోతుంది. భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో కోడి పందాల హీట్ పీక్‌కు చేరుతుంది. వందల కోట్ల రూపాయలు చేతులు మారేది కూడా ఈ 3 రోజుల్లోనే. పండగ రోజుల్లో.. ఒక్కో బరి దగ్గర ఏర్పాట్లకే దాదాపుగా 30 లక్షల దాకా ఖర్చవుతుంది. అంటే.. అక్కడ ఏ స్థాయిలో పందాలు నిర్వహిస్తారో లెక్కేసుకోవచ్చు. ఈ ఖర్చుని కూడా పందెం రాయుళ్ల నుంచే వసూలు చేస్తారు నిర్వాహకులు. ఒక్కో పందెం నుంచి పది పర్సెంట్ కమిషన్ తీసుకుంటారు.అంటే.. 10 లక్షల పందెం కాస్తే.. లక్ష రూపాయలు బరి నిర్వాహకులకు ఇచ్చేయాల్సిందే. కేవలం.. కోడి పందాలు మాత్రమే కాదు.. ఈ బరుల చుట్టూ గుండాట, పేకాట, మట్కా లాంటి జూదాలు కూడా నడుస్తుంటాయి. అక్కడే.. పందెం రాయుళ్లకు కావాల్సిన ఫుడ్, ఆల్కహాల్‌తో పాటు కావాల్సినవన్నీ దొరికేస్తాయి. ఇవన్నీ నిర్వహించుకునేందుకు.. మొత్తంగా 20 లక్షల నుంచి కోటి దాకా వసూలు చేస్తారనే టాక్ ఉంది. ఇక్కడ.. బరి నిర్వాహకుల్ని కాదని.. ఎవరూ ఏమీ చేయలేరు. అందుకే.. వేరే ఆప్షన్ లేకుండా వారు అడిగినంత ఇచ్చేస్తారు.పందెంరాయుళ్లలో వీఐపీలు, సెలబ్రిటీలు కూడా ఉంటారు. కోడి పందాలు జోరుగా నడిచే జిల్లాల్లో వాళ్లు మకాం వేస్తారు. వీరి కోసం.. ప్రత్యేకంగా పెద్ద బరులు నిర్వహిస్తారు. అక్కడ ఫుడ్, అకామిడేషన్ అంతా వేరే లెవెల్లో ఉంటుంది. అందులోకి.. ఎవరిని పడితే వాళ్లకు ఎంట్రీ ఉండదు. కేవలం వీఐపీలు, వీవీఐపీలకు మాత్రమే అక్కడకు వెళ్లేందుకు.. కోడి పందాలు వేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ కోళ్ల పందాల క్రేజ్.. తెలంగాణకు కూడా పాకింది. ఇక్కడి నుంచి అక్కడికి వెళ్లి.. బరుల్లోకి దిగుతున్నారు. కొందరు.. హైదరాబాద్ చుట్టుపక్కల పందెం కోళ్లని పెంచి.. వాటిని కోనసీమకు తీసుకెళ్లి.. పందాలు వేస్తున్నారు. అక్కడ స్థానికంగా ఉండే వారి పేర్ల మీద.. తమ పుంజుల్ని దించుతున్నారు కొందరు బడా బాబులు.బరిలోకి దిగగానే పందెం రాయుళ్లంతా ఓ ట్రాన్స్‌లోకి వెళ్లిపోతారు. ఆ సమయంలో.. ఆస్తులు పోతున్నా లెక్కలు చేయరు. ఈ పందాలు కూడా వేల నుంచి మొదలై.. లక్షల దాకా వెళ్లిపోతుంది. పందెంలో ఓడితే పోయేది కోడి మాత్రమే కాదు.. పరువు కూడా! అందుకోసమే.. పుంజుని బరిలో దించాక పందెంరాయుళ్లు వెనకా ముందు ఏమీ చూసుకోరు. డబ్బులు తీస్తూనే ఉంటారు. అవసరమైతే ఆస్తి పత్రాలు కూడా పందెంలో పెట్టేస్తారు. అందుకోసమే.. ఇన్ని వేల కోట్లు చేతులు మారతాయి. ఇదంతా.. భారీ మొత్తాల్లో ఉండే వ్యవహారం కావడంతో.. ఆన్ లైన్ పేమెంట్లు కూడా అదే స్థాయిలో జరుగుతాయి. పండగ అయిపోయిన తర్వాత కానీ తెలియదు.. ఎంత వచ్చింది? ఎంత పోయింది? అనేది! సంక్రాంతి అయిపోయిన 3 రోజుల తర్వాత దిగుతుంది కోళ్ల పందాల మత్తు.ఇప్పుడంటే.. డబ్బులు పెట్టి కోళ్లపై పందాలు కాస్తున్నారు గానీ.. వందల ఏళ్ల క్రితం ఇదంతా కేవలం వినోదానికి మాత్రమే అన్నట్లుగా ఉండేది. అయితే.. చరిత్రలో కోళ్ల పందాలనే యుద్ధాలుగా భావించేవారు. పల్నాడు, బొబ్బిలి, విజయనగర రాజుల మధ్య కూడా కోడి పందాలు ప్రతిష్టాత్మకంగా సాగాయి. అప్పట్లో.. పందెం కోడి ఓడితే.. పరువు పోయినట్లు ఫీలయ్యేవాళ్లు. బరిలో పుంజు మెడ తెగి పడితే.. తమ తల కొట్టేసినట్లు భావించేవాళ్లు. అలా.. ఈ కోడి పందాలు.. ఏపీలో సంప్రదాయంగా మారిపోయాయి. అయితే.. వాళ్లు వినోదం కోసం, మనుషులతో చేసే యుద్ధాలను నివారించేందుకు మొదలుపెట్టిన ట్రెండ్.. ఇప్పుడు జూదంగా మారిపోయింది.నిజానికి.. ఏపీలో కోడి పందాల వెనుక పెద్ద ఆర్థిక వ్యవస్థే నడుస్తుంది. కోళ్ల పెంపకం నుంచి మొదలుకొని వాటికి ట్రైనింగ్, ఫుడ్, బరుల ఏర్పాటు.. ఇలా ఈ పందాల చుట్టూ జరిగే వ్యాపారం అంతా కలిపి.. వేల కోట్లు దాటుతోంది. కేవలం.. ఆంధ్రా ప్రజలే కాదు.. ఎక్కడెక్కడి నుంచో వచ్చే వాళ్లతో పందెం బరులన్నీ సందడి సందడిగా మారతాయి. హోటల్ రూమ్స్ కూడా కొన్ని నెలల ముందు నుంచే బుక్ అయిపోతాయి. కోడి పందాల బరుల చుట్టూ.. జాతర వాతావరణం ఉంటుంది. ఈ ప్రదేశాల్లో ఫుడ్ బిజినెస్‌కు కూడా ఫుల్ డిమాండ్ ఉంటుంది. ఇలా.. ఆంధ్రాలో ఒక్క సంక్రాంతి సీజన్‌లోనే.. కోళ్ల పందాల రూపంలో వేల కోట్ల రూపాయలు చేతులు మారిపోతాయి.

## ఐదేళ్లలో మేము ఇచ్చే ఉద్యోగాలు ఇవే..
## సీఎం చంద్రబాబు కీలక ప్రకటన

**అమరావతి:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ పునర్నిర్మాణం, పేదరిక నిర్మూలనలో యువశక్తి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు శ్రమిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేసే లక్ష్యంతో కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. దేశంలో తొలిసారిగా స్కిల్ సెన్సస్ చేపడుతున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్ర యువతకు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. యువతే దేశ భవిష్యత్తు అన్న స్వామి వివేకానంద మాటలు నేడు ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో సాకారం అవుతున్నాయని చెప్పారు. ఆత్మవిశ్వాసం, కర్తవ్య నిబద్ధత, పరోపకారం అనే పదాలకు నిలువెత్తు రూపం స్వామి వివేకానంద అని ప్రశంసించారు. కోట్లాది మంది యువతరానికి ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

యువతకు స్ఫూర్తి ప్రధాత, మార్గదర్శి, భారత దేశ ఔనత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాష్ట్ర యువతరానికి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.స్వామి వివేకానంద యువతను ఉద్బోధిస్తూ, సనాతన ధర్మ విలువలను తెలియజేశారని చెప్పారు. "స్వామి వివేకానంద చెప్పినట్లుగా ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి, రాష్ట్రానికి అవసరం" అని చెప్పారు. ఆంధ్రదేశ్‌ను యువతరానికి ఆశాజ్యోతిగా తీర్చిదిద్దుతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.

## వేరే వారికి పుట్టిన బిడ్డ.. తన బిడ్డగా చెప్పుకొంటుంది

-మొదటిపేజీ తరువాయి

పునరుద్ధరించి.. పేదల వైద్య ఖర్చుల కోసం లక్షలాది రూపాయలు సహాయం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం మంత్రి నిమ్మల రామానాయుడు.. పాలకొల్లులో 70 మందికి వైద్య సహాయక ఖర్చుల కోసం.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 60 లక్షల విలువైన చెక్కులను స్వయంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2018లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టు వచ్చిందని గుర్తు చేశారు. అయితే ఈ ప్రాజెక్ట్ తమ పాలనలో వచ్చిందంటూ వైసీపీ అసత్య ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తీరు ఎలాం ఉందంటే.. వేరే వారికి పుట్టిన బిడ్డను కూడా తన బిడ్డ అని చెప్పుకొనే చందంగా ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు జగన్ పార్టీపై నిప్పులు చెరిగారు. అలాగే పేదల వైద్యానికి గత జగన్ ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ. 500 కోట్లు చంద్రబాబు విడుదల చేశారన్నారు. సంక్రాంతి కానుకగా వివిధ వర్గాలకు గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ. 6700 కోట్లను సైతం తమ ప్రభుత్వం విడుదల చేసిందని ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు సోదాహరణగా వివరించారు. మరోవైపు.. ఒక రోజు పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ.. ఇటీవల విశాఖపట్నం విచ్చేశారు. విశాఖ రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన కాకుండా.. ప్రాజెక్ట్‌లను సైతం ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అందులోభాగంగా గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్ట్‌ను సైతం ఆయన ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ వల్ల రాష్ట్రాన్ని మరిన్ని ప్రాజెక్టులు భవిష్యత్తులో వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అలాంటి వేళ.. ఈ ప్రాజెక్ట్ గత జగన్ ప్రభుత్వమే తీసుకు వచ్చిందంటూ వైసీపీ ప్రచారానికి తెర తీసింది. ఈ నేపథ్యంలో గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్ట్ 2014లో అధికారంలోకి వచ్చిన నాటి టీడీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిందంటూ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఆ క్రమంలో వైసీపీ చేసుకొంటున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించడమే కాకుండా.. దానిని తిప్పి కొట్టారు.

## వైసీపీ కంటే మేమే బెస్ట్..

-మొదటిపేజీ తరువాయి

అయితే చంద్రబాబు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన ఆరు నెలల కాలంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక మైలు రాళ్లను చేరుకుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కేవలం ఆరు నెలల్లోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలతో వైసీపీ ఐదేళ్ల పాలనకు మించి అభివృద్ధి చేసి చూపించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ ఐదేళ్ల పాలనతో పోలుస్తూ తాము చేసిన పనుల వివరాలను తెలుపుతూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో గౌరవనీయులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కొన్ని మైలురాళ్లు సాధించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఏపీ పంచాయతీ రాజ్ శాఖ కింద వైసీపీ ఐదేళ్ల పాలనలో 1800 కి.మీ. మేర సీసీ రోడ్లు నిర్మిస్తే ఎన్డీయే అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే 3,750 కి.మీ. సీసీ రోడ్లు వేసినట్లు పవన్ కల్యాణ్ చెప్పారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మినీ గోకులాలు కేవలం 268 ఏర్పాటు చేస్తే, తాజాగా ఆరు నెలల్లోనే 22,500 నిర్మించినట్లు వెల్లడించారు. పీవీటీజీ ఆవాసాల కోసం వైసీపీ రూ.91 కోట్లు ఖర్చు చేస్తే, తాము కేవలం ఆరు నెలల్లోనే రూ.750 కోట్లు ఖర్చు చేసినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

# 2047 నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్‌గా తెలుగు ప్రజలు

-మొదటిపేజీ తరువాయి

వారందరికీ శుభాకాంక్షలు. ఉన్నతమైన మన సంస్కృతీ సాంప్రదాయాలు వర్ధిల్లాలి. ప్రతి ఇంట్లో పండుగ శోభ వికసించాలి. మనం బాగుండాలి...మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి. అప్పుడే నిజమైన పండుగ. ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరిగినప్పుడే అందరి ఇళ్లలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనతో ప్రజల జీవితాల్లో వెలుగు తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నాం. పది సూత్రాలతో స్వర్ణాంధ్ర -2047 విజన్ ను ఆవిష్కరించాం. ఇందులోని పది సూత్రాల ద్వారా తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్ 1 చేసేందుకు అడుగులు వేస్తున్నాం. వీటిలో ప్రధమ సూత్రం జీరో పావర్టీ. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఉద్దేశించిందే %ూ%4 విధానం (పబ్లిక్ -ప్రైవేటు- పీపుల్-పార్టనర్‌షిప్).

ఉమ్మడి రాష్టంలో 1995లో అమలు చేసిన సంస్కరణలు, తెచ్చిన పాలసీలతో కోట్లాది మంది ప్రజల జీవితాలు మారాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా నాడు తీసుకువచ్చిన %ూ%3 (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్) విధానంతో ఉపాధి, సంపద సృష్టి జరిగింది. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు సైతం నాటి అవకాశాలతో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. అనేక వర్గాల వారు దేశ, విదేశాల్లో మంచి స్థానాలకు చేరుకున్నారు. గ్లోబల్ సిటిజన్స్ గా వెళ్లి...నేడు గ్లోబల్ లీడర్స్ అవుతున్నారు. అత్యధిక తలసరి ఆదాయం సాధించి తెలుగు ప్రజల సత్తా చాటుతున్నారు. నాటి సంస్కరణ ఫలాలు అన్ని వర్గాలకు చేర్చాల్సిన బాధ్యత ఉంది. ఇప్పటికీ లక్షల కుటుంబాలు పేదరికంలోనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం నేటికీ ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేదరికంలోనే ఉన్నారు. విద్య, వైద్యం, పౌష్టికాహారం, తాగునీరు వంటి కనీస అవసరాలు కూడా తీరని పరిస్థితిలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితిని మార్చేందుకు, సమాజాన్ని శక్తివంతంగా చేసేందుకు పీ4 విధానాన్ని ప్రతిపాదించి నేడు విధాన పత్రాన్ని ఆవిష్కరిస్తున్నాను. తమ శక్తి యుక్తులతో, ప్రభుత్వ పాలసీతో సమాజంలో అత్యున్నత స్థానాలకు



చేరుకున్న 10 శాతం మంది ప్రజలు...అట్టడుగున ఉన్న 20 శాతం మంది ప్రజలకు చేయూతనిచ్చి పైకి తేవాలని కోరుతున్నాను. పేద వర్గాల చదువులకు, ఉపాధి అవకాశాలకు, నైపుణ్యం పెంచేందుకు ఒక పద్ధతి ప్రకారం చేయూతనిస్తే వారి కుటుంబాలు నిలబడతాయి. సమాజంలో వెనుకబడిన వర్గాలకు అవసరమైన నాలెడ్జ్, సాంకేతికతను అందించి మార్గ నిర్దేశనం చేసి వారి జీవితాల్లో వెలుగులు తేవచ్చు. ఎవరు ఎక్కడ స్థిరపడినా వారి మాతృ భూమిలో ఒక వ్యక్తికో, ఒక కుటుంబానికో, ఒక సమూహానికో, ఒక గ్రామానికో, ఒక ప్రాంతానికో చేయూతను అందించి వారి జీవన ప్రమాణాలు పెంచవచ్చు.

### 2047 నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్‌గా తెలుగు ప్రజలు

ఏజీ అండ్ పీ ప్రథమ్ సహజ వాయువు పైపులైన్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుచానూరులో ఇంటింటికీ గ్యాస్ పంపిణీ పథకానికి ఆయన శ్రీకారం చుట్టారు. పథకాన్ని ప్రారంభించిన చంద్రబాబు ఓ ఇంట్లోకి వెళ్లిన వారిని ఆప్యాయంగా పలకరించారు. సిలిండర్ గ్యాస్, పైప్ లైన్ గ్యాస్ మధ్య తేడాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తానే స్వయంగా స్టవ్ వెలిగించి టీ పెట్టారు. ఆ తర్వాత పర్యావరణహిత ద్విచక్రవాహనాలు ప్రారంభించారు. జెండా ఊపి సీఎన్‌జీ వాహనాల ర్యాలీ ప్రారంభించారు. "తిరుచానూరులో గ్యాస్ వాడుతున్న ఓ ఇంటిని పరిశీలించడం జరిగింది. కట్టెలపొయ్యి నుంచి గ్యాస్ పైపు లైన్ వరకూ రాష్ట్రం ఎదగడం సంతోషంగా ఉంది. అంతరాయం లేని గ్యాస్ అందుబాటులోకి రావడం సంతోషం. త్వరితగతిన అనుమతులు ఇవ్వడం ద్వారా తిరుపతి జిల్లాలో 51 పరిశ్రమలకు గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరిగింది. గ్రీన్ ఎనర్జీ ద్వారా భవిష్యత్తులో 7.5 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. పర్యావరణహిత ప్రాజెక్టులను రాష్ట్రంలో ప్రోత్సహిస్తాం. సూర్యఘర్ కుసుమ్ ద్వారా ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీని తయారు చేస్తాం.

ప్రతి ఇల్లు, పరిశ్రమ పైపుడ్ గ్యాస్ లైన్ ద్వారా అనుసంధానం జరగాలని కోరుకుంటున్నా. తక్కువ వ్యయంతో ఎక్కువ మంది ప్రజలు, పరిశ్రమలకు ప్రయోజనం జరగాలి. ఏజీ అండ్ పీ ప్రథమ్ రానున్న రోజుల్లో 10 వేల ఉద్యోగాలు, రూ.10 వేల కోట్ల పెట్టుబడితో ముందుకు రావడం సంతోషంగా ఉంది. దేశంలో 1999 నుంచి విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేసిన ఘనత మనకే దక్కుతుంది. జపనీయుల వలే తెలుగు ప్రజలు 2047 నాటికి ప్రపంచంలో నెంబర్ వన్‌గా ఉంటారు. కష్టపడి పని చేసే స్వభావం తెలుగు ప్రజల్లో ఎక్కువ. అదే స్వభావం నంబర్ వన్‌గా మార్చుతుందని ఆకాంక్షిస్తున్నా. సంక్రాంతి పండగ కోసం దేశ, విదేశాల నుంచి స్వగ్రామాలకు తరలివస్తున్న తెలుగు ప్రజలకు స్వాగతం పలుకుతున్నా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేస్తున్నానని" చెప్పారు.

సమాజంలో తమకు లభించిన అవకాశాలను అందిపుచ్చుకుని ఆయా రంగాల్లో అగ్రస్థానాల్లో ఉన్నారు. అలాంటి వాళ్లు సమాజానికి తమవంతు తిరిగి ఇచ్చేందుకు ఆలోచనలు అమలు చేయాలి. ఉన్నత స్థానాల్లో ఉన్న వాళ్లు, ఎన్ఆర్ఐలు తమకు తెలిసిన పేదలకు మెంటర్‌గా ఉండడం, అవకాశాలు కల్పించడం, అండగా ఉండడం ద్వారా సమాజంలో పెనుమార్పులు తీసుకురావచ్చు. నాడు జన్మభూమి స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమాలు గ్రామాల్లో అద్భుత ఫలితాలను ఇచ్చాయి. నాడు ఇచ్చిన పిలుపుతో ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి అనేక గ్రామాల రూపురేఖలు మార్చారు. నేడు అదే స్ఫూర్తితో అట్టడుగున ఉన్న పేదలకు అవకాశాలు కల్పించి వారిని పైకి తెచ్చేందుకు ముందుకు రావాలని పిలుపునిస్తున్నాను.పేదరికం లేని సమాజం మా నినాదం, మా విధానం. ప్రగతికి ప్రతిబంధకంగా ఉన్న పేదరికాన్ని రూపుమాపడం మా లక్ష్యం. ప్రభుత్వం చేసే కార్యక్రమా లతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు అయితే ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చు. రాష్ట్ర ప్రజలతో పాటు పండుగకు సొంత ఊళ్లకు వచ్చిన ప్రతి ఒక్కరు దీనిపై చర్చించాలని కోరుతున్నాను. పొరుగువారికి సాయం చేయడం ద్వారా మీరు సాధించిన విజయానికి సార్థకత చేకూరుతుంది. పీ4 విధానంపై ప్రతి ఒక్కరి సలహాలు, అనుభవాలు, ఆలోచనలు, సూచనలు తీసుకునేందుకు మేం సిద్దంగా ఉన్నాం. దీని కోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్ తీసుకువచ్చి 30 రోజుల పాటు ప్రతి ఒక్కరి ఆలోచనలు స్వీకరిస్తాం. ప్రజల భాగస్వామ్యంతో జీరో పావర్టీ లక్ష్యాన్ని చేరుకుందాం. తెలుగు జాతిని నెంబర్ 1 చేసే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై కలిసి రావాలని ప్రజలను వినమ్రంగా కోరుతున్నాను. పేదల జీవితాలు మార్చే కార్యక్రమంలో నేను సైతం అని ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా సంక్రాంతి రోజున సంకల్పం తీసుకోవాలని కోరుతున్నాను. తద్వారా ఆరోగ్య, ఆనంద, అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌ను సాధిద్దామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## సంపాదకీయం

# ప్రతీకారం కోసమే ప్రమాణమా?

ఏ వ్యక్తి అయినా ముఖ్యమంత్రి పదవి చేపట్టేటప్పుడు రాగద్వేషాలు లేకుండా పరిపాలన చేస్తానని రాజ్యాంగం సాక్షిగా, దైవసాక్షిగా ప్రమాణం చేస్తారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అలానే చేశాడు. కానీ, ఈ ఒక్క సంవత్సరంలో తన తీరు చూస్తే పాలన లేదు కానీ, కేవలం పగ, ప్రతీకారం మాత్రమే కనిపిస్తున్నది. మొదట తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యంగా బురద జల్లడానికి ఒక కమిషన్ ఏర్పాటుచేశారు. ఆశ్చర్యకర విషయం ఏమంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బీజేపీ సిద్ధాంతకర్తను ఆ కమిషన్‌కు చైర్మన్‌గా నియమించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే విద్యుత్తు సమస్యను పరిష్కరించినందుకు కేసీఆర్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తూ కమిషన్ చైర్మన్ మీడియా పబ్లిసిటీ కోసం బురదజల్లే ప్రయత్నం చేశారు. దీంతో సుప్రీంకోర్టు ఆయన తీరును తప్పుపడుతూ కమిషన్ చైర్మన్‌ను పదవి నుంచి తొలగించింది. రేవంత్ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు ఇది మొదటి చెంపపెట్టు. 2024లో ఇచ్చిన గ్యారెంటీలను పక్కనపెట్టి, చెప్పిన 420 హామీలను మరిచి కేవలం కేసులు, బెదిరింపులు, దాడులు, జైలు, ఇదే అజెండాపై రేవంత్ ప్రభుత్వం దృష్టిపెట్టింది. మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల మెట్రో కు ఆర్థిక నష్టాలు వచ్చాయని దేశంలోనే అతిపెద్ద నిర్మాణ సంస్థ సీఎఫ్‌వో వ్యాఖ్యానిస్తే ఆయనను అరెస్టు చేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చినట్టు సీఎం రేవంత్ ఒక జాతీయ చానల్‌లో చెప్పారు. రాష్ట్రంలో ప్రజలకు సంబంధించి కీలక అంశాలు ఉన్నప్పుడు అసెంబ్లీలో చర్చించకుండా కీలక సమయాన్ని సినీ పరిశ్రమ, సినీ నటులను టార్గెట్ చేయడానికి ఉపయోగించారు. కొడంగల్ మహిళలపై అశ్లీల దాడులు, రైతులకు బేడీలు వేసి జైలుపాలు చేయడం, సామాజిక మాధ్యమా ల్లో ప్రభుత్వ వైఫల్యాలను విద్యుత్తు కోతలను ప్రశ్నిస్తున్న పౌరులపై అక్రమ కేసులు వేయ డం, ఒక్క సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకోలేక కేసీఆర్ ప్రభు త్వం ఇచ్చిన ఉద్యోగాలకే ఫొటోలు దిగుతూ ప్రచారం చేసుకుంటున్నారని నిలదీసిన యువతపై లాఠీచార్జి చేయడం, పోలీస్ బెటాలియన్ల కుటుంబాలను రోడ్డుపైకి లాగడం, న్యాయం చేయాలనడిగిన వారిని ఉద్యోగం నుంచి తొలగించడం, ఇవన్నీ కూడా ప్రజలను ఇబ్బందులు పెట్టే పాలన కిందకే వస్తాయి. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా ఎప్పుడూ రేవంత్ అభద్రతాభావంతో వ్యక్తిగతంగా కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూనే ఉన్నాడు. రేవంత్ నోటి దురుసు కొండా సురేఖకు శాపంగా మారి జాతీయస్థాయిలో తీవ్ర విమర్శను ఎదుర్కొని అభాసుపాలైంది. ఆమె చేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలకు గతంలో రేవంత్ బీజం వేసినవే అని సమాజంలోని పౌరులు వ్యాఖ్యానించారు. అయినా, రేవంత్ ఆగలేదు, నేరుగా సీఎం కార్యాలయం నుంచి కేటీఆర్ కుటుంబసభ్యుల విందులో మాజీ మంత్రి పాల్గొనకపోయినా, ఆయనపై కుట్ర చేయడానికి దాడిచేశారు. అది కూడా అట్టర్ ఫ్లాప్ అయింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నుంచి రేవంత్ ఒక అబద్ధాన్ని విస్తృతంగా ప్రచారం చేపించాడు, కేటీఆర్ రాజకీయాలు వదిలి అమెరికాకు పారిపోతాడని. కానీ, కేటీఆర్ రైతుల కోసం, కొడంగల్ గిరిజన మహిళల కోసం, ఆటో డ్రైవర్ల కోసం, బుల్డోజర్లతో కూల్చేసిన పేద, మధ్య తరగతి బాధితుల కోసం, బాధిత పోలీస్ బెటాలియన్ల కోసం, నేతన్నల కోసం విరామం లేకుండా పోరాడారు, పోరాడుతున్నారు కూడా. ఇది తట్టుకోలేని రేవంత్ ఎలాగైనా కేటీఆర్‌ను ఆపడానికే కుట్రపూరితంగా 'ఫార్ములా ఈ' కారు రేసులో ఇరికించి జైలుకు పంపించేందుకు కంకణం కట్టుకున్నారు. కానీ, అసలు కేసు లేని విషయంలో ఇప్పుడు రేవంత్‌ను వెనుకేసుకోలేక సీనియర్ కాంగ్రెస్ మంత్రులు మౌనంగా ఉంటున్నారు. రేవంత్ చుట్టూ తిరిగే తొట్టి గ్యాంగ్ తన్లాడుతూ మీడియా ముందు జోకర్‌లు అవుతున్నారు. మంత్రిగా కేటీఆర్ చేసిన కృషి వల్లే అమెజాన్ సంస్థ అమెరికా బయట తన అతిపెద్ద కార్యాలయ క్యాంపస్‌ను తెలంగాణ రాష్ట్రంలో నిర్మించింది. ఫోన్ల తయారీ సంస్థ ఫాక్స్‌కాన్ తెలంగాణలో పరిశ్రమను ఏర్పాటుచేసింది. ఇది కేటీఆర్ చేసిన ప్రయత్నాలతోనే కుదిరింది. 'కిటెక్స్' అనే అతిపెద్ద పిల్లల వస్త్రాల సంస్థ కేరళ నుంచి ఇతర రాష్ట్రంలో పెట్టుబడి పెట్టాలని ప్రకటించినప్పుడు, దేశంలోని పలు రాష్ట్రాలు పోటీ పడ్డాయి, కేటీఆర్ హెలికాప్టర్ పంపించి ఆయనను తెలంగాణ రాష్ట్రానికి రప్పించి హుటాహుటిన వరంగల్‌లో పెట్టుబడి పెట్టే విధంగా అధికారిక ప్రకటన చేయించి, దానికి సంబంధించిన కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. క్యాబినెట్ ఆమోదం లేకుండా ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ హెలికాప్టర్ ఎలా పంపించారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కేసు వేస్తుందా ఏమిటి? 'ఫార్ములా ఈ' అనే ప్రయత్నం కేవలం ఒక రేసు కోసమే కాదు, తెలంగాణ రాష్ట్రాన్ని సుస్థిరాభివృద్ధి దిశగా తీసుకువెళ్లేందుకు గాను నాటి కేసీఆర్ ప్రభుత్వం నూతన విధానాలను అవలంబించింది. ఎలక్ట్రిక్ వెహికిల్స్ బీవైడీ లాంటి అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందం చేసుకున్నది. అమర్ రాజా బ్యాటరీ సంస్థ వేల కోట్ల పెట్టుబడులతో పాటు ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా సంస్థను కూడా హైదరాబాద్‌కు తీసుకురావాలనే దూరదృష్టితో 190 దేశాల్లో అభిమానులుండే ఫార్ములా ఈ రేసును మొట్టమొదటిసారి మన నగరంలో నిర్వహించింది. ఈ పోటీలకు అంతర్జాతీయ క్రీడాకారులు, వ్యాపారవేత్తలు, సినీ తారలు, క్రీడాభిమానులు, ఆఖరికి బీజేపీ నుంచి కేంద్ర మం త్రులు కూడా హాజరై తిలకించారు. పగతో, పచ్చకామర్లతో ఉన్న రేవంత్ మెప్పు పొందడానికి కొందరు అధికారులు ఇందులో పెద్ద కుంభకోణం జరిగిందని చెవులు కొరికేసరికి రేవంత్ ఆనందానికి అవధుల్లేకుండాపోయింది. అందుకే, కేటీఆర్‌ను ఇరికించాలని చూస్తున్నాడు. అంతేకాదు, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి కేసు వేసే దిశగా చర్యలు తీసుకున్నారు. ఎలాంటి చిక్కులు ఉండవద్దని గవర్నర్ ఆమోదం కోసం అర్జీ పెట్టుకున్నాడు. అది ఆలస్యమవుతున్న సమయంలో ఢిల్లీకి వెళ్లి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కూడా కలిశారు. ఆ తర్వాత 24 గంటల్లోపే ఏం అద్భుతం జరిగిందో కానీ, నెల నుంచి కదలని గవర్నర్ ఆమోదం వెంటనే వచ్చేసింది. ఆ తర్వాత హుటాహుటిన ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఆ తర్వాత 24 గంటల్లోనే కేంద్ర విచారణ సంస్థ ఈడీ కూడా రంగంలోకి దిగింది. రేవంత్ తన సొంత తమ్ముడి కంపెనీతో అమెరికాలో వెయ్యి కోట్ల ఒప్పందం చేసుకుంటే విచారణ లేదు, రేవంత్ తన సొంత బావమరిది కంపెనీకి కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం కింద రూ.1,137 కోట్ల కాంట్రాక్టు ఇస్తే విచారణ లేదు, రేవంత్ తన అల్లుడి కోసం మెడికవర్ మ్యాక్స్‌బీన్ ఫార్మా కంపెనీలను ప్రమోట్ చేసినా విచారణ లేదు, రేవంత్ వాడిన ల్యాండ్ క్రూజర్ కోట్ల రూపాయల విలువ గల టీఎస్ 07 ఎఫ్ఎఫ్ 0009 వాహనం ఏ కంపెనీకి చెందిందో ఆ కంపెనీకి వందల కోట్ల కాంట్రాక్టులు దక్కడం, దానికి రేవంత్‌కు సంబంధం ఏమిటో విచారణ లేదు. కానీ, హైదరాబాద్ నగరానికి ప్రపంచ స్థాయిలో మంచి పేరు తెచ్చిపెట్టిన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు కేటీఆర్‌ను నేరస్థుడిగా చిత్రీకరిస్తున్నారు. కేటీఆర్ ఖుల్లంఖుల్లా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తానే తీసుకున్నట్టు బహిరంగంగా మీడియా ముందు, అసెంబ్లీ సాక్షిగా కూడా ప్రకటించారు. చర్చకు సిద్ధమని ఆహ్వానించారు. కానీ, రేవంత్ ధైర్యం చేయలేకపోయాడు. మొదట డబ్బు ఎక్కడుందో అని ప్రచారం మొదలుపెట్టి, ఆ తర్వాత అవినీతి అని తిప్పి, ఇప్పుడు అవినీతి నిరూపించలేక నియమ నిబంధనల బేఖాతరు అని ప్రచారం చేసి, ఆఖరికి ఎన్నికల కోడ్ ఉల్లంఘన కాడికి వచ్చారు. గొప్పగా పని చేసినందుకు ఒక మంత్రిని జైలులో పెడితే రానున్న తరాల్లో తీవ్రమైన సమస్యలు ఎదురవుతాయి. ఈ విధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కృషిచేయడానికి రాజకీయ నాయకులు భయపడతారు. ప్రభుత్వాలు మారిన తర్వాత కక్షపూరితంగా కేసులను సృష్టించి జైల్లో వేస్తే ఒక కొత్త ధోరణికి తెరలేపినట్టు అవుతుంది. కేసీఆర్ ప్రభుత్వాన్ని రెండు పర్యాయాలు తెలంగాణ ప్రజలు చూశారు. రేవంత్ నోట్ల సంచితో అడ్డంగా దొరికినప్పుడు ఆయన కాంగ్రెస్ నాయకుడు కాదు, కేసీఆర్ ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి డబ్బులతో రేవంత్ దొరికితే దాన్ని టార్గెట్ చేసినట్టు చూడలేం. అదే, కాంగ్రెస్ నాయకులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎన్నో వ్యాపారాలు ఉన్న వివేక్, దామోదర రాజనర్సింహ, ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడిని కూడా ముఖ్యమంత్రిగా కేసీఆర్ టార్గెట్ చేయలేదు. ఏ నాడూ గీత దాటి సోనియా గాంధీని విమర్శించలేదు. కానీ, రేవంత్ అన్ని హద్దులు మీరాడు. వ్యక్తిగత దూషణ చేశాడు, ఇప్పటికీ అసభ్యకరంగా చేస్తూనే ఉన్నాడు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యే సీతక్క నియోజకవర్గాన్ని జిల్లాను చేస్తూ కేసీఆర్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. భట్టి నియోజకవర్గాన్ని దళితబంధు మోడల్ నియోజకవర్గంగా తీసుకొని సంక్షేమ పథకాన్ని అందించారు. అందరికీ తెలియని విషయం ఏమంటే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రేవంత్ కుటుంబ సభ్యులకు చెందిన భూపాల్ ఇన్‌ఫ్రా లాంటి కంపెనీలకు కోట్ల రూపాయల ప్రభుత్వ కాంట్రాక్టులు కూడా దక్కాయి.

# రిజర్వేషన్లతో కొందరికే లబ్ధి



కులగణన ఎందుకు? ఇదేం పిచ్చి ప్రశ్న. దేశ జనాభాలో ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఓసీ కులాల వారు ఎంతమంది ఉన్నారో తెలుసుకోవడానికి. తెలుసుకొని రాజకీయ పార్టీలు ఆయా కులాల ఓట్లు సంపాదించడానికి ప్రణాళికలు వేసుకోవచ్చును. అవసరమైతే నిపుణుల సలహాలు తీసుకోవచ్చు. తర్వాత రాజకీయ సింహాసనాలు అధిష్ఠించవచ్చు. అనంతరం వాటిని సుస్థిరం చేసుకునేందుకు కూడా కులగణన పనికొస్తుంది. సుమారు దశాబ్దం కిందటి సినిమా ఇప్పుడు గుర్తుకువస్తున్నది. అందులో హీరో గ్రహాంతరవాసి. భూమ్మీదకి వచ్చి అప్పుడే పుట్టిన పిల్లల్ని రెండు కాళ్లు పట్టి పైకెత్తి, వారి శరీరంపై ఏమైనా కుల, మత చిహ్నాలు ఉన్నాయేమోనని చూస్తాడు. ఏమీ కనపడవు. మరి కులాలు ఎక్కడినుంచి వస్తున్నాయో ఎంత అలోచించినా అతడికి అర్థం కాదు. మనకూ అర్థం కాదు. సినిమాను వదిలి వాస్తవానికి వద్దాం. పుట్టిన పిల్లవాడికి నాలుగైదు సంవత్సరాలు వచ్చాక తల్లిదండ్రులు బడిలో చేరుస్తారు. అప్పుడు వారి కులానికి అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్లో చేరుస్తుంటారు. జీవితంలో మొదటిసారి పిల్లవాడికి తాను ఎస్టీ, ఎస్సీ లేక బీసీనని, తాను సంఘంలో వెనుకబడిన వాడినని తెలుస్తుంది. ఇది అవసరమా? పిల్లవాడు పెరిగి పై క్లాసుకు వస్తాడు. స్కాలర్‌షిప్ పరీక్ష రాస్తాడు. ఓసీ పిల్లవాడికన్నా తక్కువ మార్కులు వచ్చినా స్కాలర్‌షిప్ వస్తుంది. మొదటిసారి తన కులం పేరు పనికి వచ్చింది. ఓసీ విద్యార్థికి కారణం తెలిసి మనసు చివుక్కుమంటుంది. స్కాలర్‌షిప్ మాత్రమే కాదు.. సీట్ల విషయంలోనూ ఇదే జరుగుతుంది. ఉద్యోగాల్లోకి వచ్చాక మళ్లీ అక్కడా ఇదే తంతు. గరిష్ఠ వయసు, ప్రమోషన్ల విషయంలోనూ ఇదే రిజర్వేషన్ వర్తిస్తుంది. నిజానికి ఇవన్నీ రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులకు అవరోధాలే కదా! ఆదిమ జాతులు, దళిత కులాలు శతాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురికావడంతో రాజ్యాంగంలో వారికి రిజర్వేషన్లు కల్పించి పైకి తేవాలని యోచించారు. అది కూడా పదేండ్లు మాత్రమే కల్పించాలని రాశారు. దేశంలో అలా రిజర్వేషన్లు మొదలయ్యాయి. రిజర్వేషన్లు అప్పుడు, ఇప్పుడూ వివాదాస్పదమే. మండల కమిషన్ రాక తర్వాత బీసీ కులాలకు రిజర్వేషన్లు వచ్చాయి. ఇవి క్రమంగా పెరుగుతున్నాయి తప్పితే తగ్గడం లేదు. ఇప్పుడు ప్రతి సామాజిక వర్గమూ తాము వెనుకబడ్డామంటే, తాము వెనుకబడ్డామని పోటీ పడుతున్నాయి. రిజర్వేషన్లకు రాజ్యాంగంలో పెట్టిన గడువు ముగిసినా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినా ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు వాటిని పొడిగించుకుంటూ పోతున్నారు. దీంతో రంగంలోకి దిగిన సుప్రీంకోర్టు రిజర్వేషన్ల వల్ల ఒకసారి లాభపడిన వారు మళ్లీ లాభపడకూడదనే ఉద్దేశంతో క్రీమీలేయర్‌ను తీసుకొచ్చింది. తర్వాత అన్ని రిజర్వేషన్లు కలిపి 50 శాతం మించకూడదని చెప్పినా, రాజకీయ నాయకులు దానినీ లెక్క చేయడం లేదు. రాజ్యాంగ సవరణలతో ముందుకొస్తూనే ఉన్నారు. ఈ రిజర్వేషన్ల వల్ల ప్రతి క్యాటగిరీలో, ప్రతి సామాజికవర్గంలో కొందరే లబ్ధి పొందుతున్నారు. వారు మళ్లీ మళ్లీ లాభపడుతుండటంతో సమాజంలో వివాదాలు, విరోధాలు పెరిగాయి. ఎస్టీల్లో లంబాడాలు బాగా లాభం పొందుతున్నారని కోయలు మొదలగు తెగల వాళ్లు ఆరోపిస్తున్నారు. అలాగే, ఎస్సీలలో మాదిగలు ఉప రిజర్వేషన్ కోసం పోరాడుతున్నారు. మణిపూర్ సమస్యకు ప్రధాన కారణం కూడా ఈ రిజర్వేషన్లే. ఎస్టీ రిజర్వేషన్ కావాలని మైతేయి తెగవారు కోర్టుకెళ్లడం, వారు ఇప్పటికే చాలా పొందుతున్నారని, కాబట్టి వారికి రిజర్వేషన్ ఇవ్వాల్సిన అవసరం లేదని కుకీలు వాదిస్తున్నారు. ఈ రిజర్వేషన్లతో దేశం, సమాజం ఇలాగే నడవాలంటే, మనకు ఎన్ఎంఎంఎస్, నీట్, జేఈఈ, గేట్, క్యాట్ మొదలైన ఏ పరీక్షలూ ఇక అవసరం లేదు. కోచింగ్ సెంటర్లు అసలే అక్కర్లేదు. చక్కగా జనాభా లెక్కల్లో కులగణన పూర్తిచేసుకుని ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఓసీ కులాల నిష్పత్తులు తయారుచేసుకుంటే చాలు. దాని ప్రకారం అన్ని ప్రొఫెషనల్ కోర్సులో సీట్లు ఇచ్చుకోవచ్చు. ఉద్యోగ నియామకాలు జరుపుకోవచ్చు. చదువుకైనా, పనికి, ఉద్యోగానికైనా ఆ వ్యక్తి ఆసక్తి, పనిలో నేర్పరితనం, క్వాలిఫికేషన్స్, అనుభవం, ఆరోగ్యం మొదలైనవి మాత్రమే కొలమానాలు కావాలి. సమాజంలో పెద్దలు, విద్యార్థులు, ఓటర్లు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అందరూ ఆలోచించదగిన విషయం ఇది.

# విపక్షాలను వేధించడంలో దొందూ దొందే!

ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టి వేధించడంలో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ ఒకే గూటికి చెందిన పక్షులు. ప్రాంతీయ పార్టీలను నిర్వీర్యం చేయడంలో ఈ రెండు పార్టీలు ఒకేరకంగా వ్యవహరిస్తున్నాయి. బాహ్య ప్రపంచానికి కాంగ్రెస్, బీజేపీలు ప్రత్యర్థులుగా కన్పిస్తున్నప్పటికీ.. ఈ రెండు పార్టీల మధ్య రహస్య బంధం ఉన్నదన్నది మాత్రం 'ఫార్ములా ఈ' రేస్ కేసుతో సంపూర్ణంగా బట్టబయలైంది. ఇన్ని రోజులు ఉప్పు, నిప్పులా ఉన్నట్టు నటించి దేశ ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి, బీజేపీ నేతలు 'ఫార్ములా–ఈ' రేస్ కేసుతో వారి మధ్య ఉన్న చీకటి బంధం బయటపడింది. ఢిల్లీలో బీజేపీకి రేవంత్ రెడ్డి ఏ–టీంగా వ్యవహరిస్తుంటే.. తెలంగాణ బీజేపీ కాంగ్రెస్‌కు బీ–టీంగా వ్యవహరిస్తున్నది. ఇలా పరస్పర ఒప్పందంతో ఈ రెండు పార్టీలు ప్రతిపక్షాలపై రాజకీయ ప్రతీకార చర్యలకు దిగుతున్నాయి. అక్రమ కేసులతో ఇబ్బందుల పాలు చేసే ప్రయత్నం చేస్తున్నాయి. కేంద్రంలోని అధికారంలో ఉన్న బీజేపీ వాషింగ్ పౌడర్ నిర్మా స్కీమ్‌తో విపక్షాలను కంట్రోల్‌లో పెట్టుకుంటున్నది. తమకు కొరుకుడు పడని నేతలను సామ దాన భేద దండోపాయాలతో లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నది. బీజేపీ ఒత్తిడికి తల వంచని వారిపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పి, దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐతో, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏసీబీతో విపక్షాలపై కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్నారు. రాజ్యాంగ వ్యతిరేక పాలన చేస్తున్న బీజేపీ.. ప్రశ్నిస్తున్న జర్నలిస్టులు, ప్రజాస్వామ్య వాదులపై చీటికిమాటికి కేసులు పెడుతూ జైల్లో వేస్తున్నది. కాషాయ పార్టీ బాటలోనే ఇప్పుడు రేవంత్‌రెడ్డి నడుస్తూ కాంగ్రెస్ చట్టవ్యతిరేక పాలనపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రాంతీయ పార్టీలను కనుమరుగు చేసేందుకు గాను వేయని ఎత్తులు లేవు. అందులో భాగంగానే అటు కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఇటు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రకరకాలుగా పన్నాగాలు పన్నుతూనే ఉంటాయి. అయితే పరస్పర విరుద్ధ సిద్ధాంతాలు కలిగిన ఈ పార్టీలు ప్రాంతీయ పార్టీల విషయానికి వస్తే ఆ సిద్ధాంతాలను మరిచిపోయి 'నాకు నువ్వు, నీకు నేను' అన్నట్టుగా చెలిమి చేస్తున్నాయి. జాతీయ స్థాయిలో విపక్షాలపై దర్యాప్తు సంస్థలతో కేసులు పెట్టి వేధించడంలో బీజేపీ, కాంగ్రెస్ రెండూ దొందూ దొందే అని నిరూపించుకున్నాయి. దేశంలో తమను వ్యతిరేకించే చిన్న పార్టీలను రాజకీయంగా బతికి బట్టకుండా చేసి అవి కోలుకోకుండా దారుణంగా దెబ్బతీస్తున్నాయి. అయితే, దశాబ్దకాలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వాలు విచారణ సంస్థల కంటే ముందే దర్యాప్తులోని కీలక అంశాలు మీడియాకు లీక్ చేస్తున్నారు. కేసు బలహీనమవుతున్న ప్రతి సందర్భంలో విచారణ సంస్థల దగ్గర ఉండాల్సిన సమాచారం లీక్ చేస్తున్నారు. గతంలో ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఈడీ విచారణకు ముందే బీజేపీ



వీడియో విడుదల చేసింది. కేజ్రీవాల్, సిసోడియా అరెస్టవుతారని కాషాయ నేతలు ముందే చెప్పారు. తెలంగాణలో కూడా కవిత అరెస్టవుతారని ఈడీ అధికారుల కంటే ముందే బండి సంజయ్ చెప్పారు. బీజేపీ నేతలు ఏ అంశాలైతే లేవనెత్తారో, ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు తమ విచారణలో అవే అంశాలను బయటపెట్టడం గమనార్హం. విపక్ష నేతలను అరెస్ట్ చేసి నెలల తరబడి జైల్లో పెట్టి పెట్టి ఆనందించారు. తాజాగా 'ఫార్ములా ఈ' రేస్ కేసులో కూడా అధికార పార్టీ నేతలు కేసును ప్రభావితం చేసేలా ప్రకటనలు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అరెస్ట్ చేయాలన్న దృఢ సంకల్పంతో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బలహీనమైన కేసును క్లిష్టంగా మార్చేందుకు అనూహ్యంగా ఎలక్టోరల్ బాండ్స్ అంశాన్ని ముందుకు తెచ్చారు. కేటీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమని కాంగ్రెస్ మంత్రులు, నేతలు పోటీలుపడి మరీ తీర్పులు చెప్పేస్తున్నారు. అసలు 'ఫార్ములా ఈ' రేస్ కేసుకు, ఎలక్టోరల్ బాండ్స్‌కు సంబంధం లేదు. అయినా కేసును మరింత జఠిలం చేసేందుకు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా తప్ప ఇది మరోటి కాదు. 'ఫార్ములా ఈ' రేస్ కేసులో ఏదో జరిగిందని, కేటీఆర్‌కు ఏదో ప్రయోజనం చేకూరిందని కోర్టును నమ్మించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తునారు. కాంగ్రెస్ పార్టీ ఎంత కక్షతో ఉన్నదంటే సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ వేస్తారని తెలిసి ముందే తెలంగాణ ప్రభుత్వం కేవియెట్ పిటిషన్ వేసింది. నిజంగానే ఫార్ములా ఈ కేసులో క్విడ్ ప్రో కో జరిగి ఉంటే బాధితుడి కంటే ముందే ప్రభుత్వం కేవియెట్ పిటిషన్ వేయాల్సిన అవసరం లేదు. తప్పు జరిగితే సుప్రీం కోర్టు కూడా న్యాయం చెప్తుంది. అయితే అంతకంటే ముందే కేటీఆర్‌ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలని కేవియెట్ వేసినట్టు స్పష్టంగా అర్థమవుతున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ ప్రతీకార చర్యలు రాజ్యాంగ ఉనికిని దెబ్బతీస్తాయి. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రాంతీయ పార్టీలను కనుమరుగు చేసేందుకు గాను వేయని ఎత్తులు లేవు. అందులో భాగంగానే అటు కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఇటు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రకరకాలుగా పన్నాగాలు పన్నుతూనే ఉంటాయి. అయితే పరస్పర విరుద్ధ సిద్ధాంతాలు కలిగిన ఈ పార్టీలు ప్రాంతీయ పార్టీల విషయానికి వస్తే ఆ సిద్ధాంతాలను మరిచిపోయి 'నాకు నువ్వు, నీకు నేను' అన్నట్టుగా చెలిమి చేస్తున్నాయి. ఈ క్రమంలోనే కేంద్రంలోని బీజేపీకి తెలంగాణ ముఖ్యమంత్రి చాటుగా సహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే ఆయన ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులను కలుస్తారనే విషయం తెలిసిందే. అయితే జాతీయ పార్టీలు ఎన్నిరకాల కుయుక్తులు చేసినా ప్రాంతీయ పార్టీలను కనుమరుగు చేయడం అసాధ్యమనే విషయాన్ని గుర్తుంచుకుంటే మంచిది.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపూజీ జై భీమ్ జై సం విదాన్ కరపత్రాలు విడుదల





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** జాతీయ. కాంగ్రెస్ పార్టీ మరియు. రాష్ట్ర అధ్యక్షురాలు వై.యస్ షర్మిల రెడ్డి. పిలుపుమేరకు... జిల్లా అధ్యక్షులు. %%. మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో.. బాబా సాహెబ్ %ణతీ. దీతీ%. అంబేద్కర్ విగ్రహం వద్ద. గుంతకల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు. %వీ%. మహేంద్ర. ఆధ్వర్యంలో. జిల్లా నాయకులు. రహమతుల్లా. షేక్ అలం నవాజ్. నబి రసూల్. సమక్షంలో.జై బాపూజీ. జై భీమ్.జై సంవిధాన్.కరపత్రాన్ని ప్రారంభించి.గుంతకల్ మెయిన్ రోడ్డులో కరపత్రం పంచడం జరిగింది.భారత రాజ్యాంగ నిర్మాత. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాలకు ఆరాధ దైవం లాంటి వ్యక్తిని అవహేళనగా మాట్లాడుతూ... భారత దేశ ప్రజలను పీడింపబడుతున్న మోడీ ప్రభుత్వం.మరి ఈ దేశంలో కులాలను మతాలను రెచ్చగొడుతూ.రైతులను మభ్యపెడుతూ.బడుగు బలహీన వర్గాలకు. అణచివేసే విధంగా చూస్తూ. చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా.దళిత. గిరిజన.ముస్లిం మైనార్టీ బీసీలు.వారిగా కుల గణన చెయ్యకుండా.దళిత గిరిజనులకు. ఆర్థిక. అభివృద్ధికి నోచుకోక.మధ్యతరగతి కుటుంబాలు నలిగిపోతుంటే. ధనవంతులైన బడాబాబులకు.గౌతమ్ అదానీకి. భారతదేశం ఆస్తులు కట్టు పెడుతూ.ఆర్థికంగా వారిని ఆదుకుంటూ వారికి లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దారా దత్తం చేస్తున్నారు.రైతులకు రుణాలు మాఫీ చేయాలంటే మోడీ ప్రభుత్వానికి చేతులు రావు పేద కుటుంబాలను ఆదుకోవాలంటే చేతులు రావు.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే చేతులు రావు దేశం వదిలేసి పారిపోయే ధనవంతులకు లక్షల కోట్లురూపాయలు వారికి ఇస్తున్నారు.భారత రాజ్యాంగంపై కేంద్ర మంత్రిగా అమిత్ షా ప్రమాణం చేసి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్




రచించిన భారతరాజ్యాంగ నిర్మాతను అవహేళనగా మాట్లాడి అవమానపరచడం కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది.మోడీ ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపి. ప్రజలను మోసం చేసే విధంగా బిజెపి ప్రభుత్వాన్ని ఎండగట్టాలని రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ఉత్తాసు పలుకుతున్నారని ప్రజలకు కరపత్రాల ద్వారా తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలోపట్టణ మహిళా అధ్యక్షురాలు. ఎం.సువర్ణ, ముస్తఫా. నరసన్న. రామచంద్ర. కుమార్. జిలాన్. శ్రీనివాసులు. కిష్టప్ప. నితీష్. దాదాకలందర్. షరీఫ్. సుల్తాన్. రోషన్. గోపి. ఇమ్రాన్. తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమానికి కృషి చేసే ఏకైక పార్టీ తెదేపానే: ఆర్. పవన్ కుమార్ గౌడ్



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్లు పట్టణం మున్సిపాలిటీలోని 20వ వార్డు నందు కౌన్సిలర్, తెదేపా రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్.పవన్ కుమార్ గౌడ్ పర్యటించి గడపగడపకు వెళ్లి తెదేపా సభ్యత్వం నమోదు చేయించడం జరిగింది. కార్యకర్తల సంక్షేమానికి కృషి చేసే ఏకైక పార్టీ తెదేపానేనని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సభ్యత్వం నమోదు వల్ల చేకూరే లబ్దిని కార్యకర్తలకు మరియు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో అనిల్ గౌడ్ , జబ్బీర్ , గణేష్ , రఘు , శ్యామ్ , అలీమ్ , శీనా , ఆరిఫ్ , నసీర్ , నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గోకులం షెడ్ తో రైతులకు ప్రయోజనం





### నాకసముద్రం గ్రామంలో గోకులం షెడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు జనవరి 12 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల, పశువుల అభివృద్ధి కోసం చేపట్టిన గోకులం షెడ్లు నిర్మాణాల వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం ఉంటుందని గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు.ఆదివారం మండలంలోని నాగసముద్రం గ్రామంలో గోకులం షెడ్లను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుంతకల్ టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం నాగసముద్రం గ్రామం నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నూతనంగా నిర్మించబడిన గోకులం షెడ్లను ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా గ్రామం నందు నిర్వహించిన పల్లె పండుగ నందు పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం, పాడి పశువుల అభివృద్ధి కోసం రాయితీ కింద గోకులం షెడ్లను,పశుగ్రాసాన్ని కూడా అందిస్తుందని, అర్హులైన రైతులందరికీ నియోజకవర్గ ము అంతట గోకులం షెడ్లు నిర్మించుకోవడానికి ఇచ్చామని కచ్చితంగా గోకులం షెడ్లు అవసరమైన రైతులు మాత్రమే నిర్మించు కొని ఉపయోగించుకోవాలని, ప్రభుత్వం తరఫునుండి రెండు లక్షల 30 వేల రూపాయలు ఒక్కో షెడ్డు కి నిధులు ప్రభుత్వం తరఫున విడుదల చేస్తామని,రెండో విడతలో మరిన్ని షెడ్లు కూడా విడుదల చేస్తామని అర్హులైన రైతులందరూ వినియోగించు కోవాలని రైతులకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమాదేవి, జనసేన గుంతకల్లు నియోజకవర్గం సమన్వయ కర్త వాసగిరి మణికంఠ,టిడిపి నాయకులు తలారి. మస్తానప్ప మరియు గుంతకల్లు మండలం,పట్టణ టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మరియు నాగసంతరం గ్రామం ప్రజలు రైతులు అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**గుంతకల్లు జనవరి 12 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో పట్టణంలోని వివేకానంద నగర్ లోని వివేకానంద పార్కులో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ గుంతకల్ బాగ్ కన్వీనర్ శివరాజ్ మాట్లాడుతూ భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాపితం చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని, ఆయన తత్వాలు,బోధనలు, ఆలోచనలు భారతదేశనికి ఆయన ఇచ్చిన గొప్ప సంస్కృతిక సంపద లేవండి, మేల్కోండి,లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకండి అని నినాదించారు. దేశ బలం,శక్తి యువత చేతుల్లోనే ఉంది. అనంత శక్తి మీలోనే ఉందని, బలహీనులమని భావించ కండి అని పిలుపునిచ్చారని, వివేకానందుని మాట ఏబీవీపీ బాట అని ఆయన అడుగుజాడల్లోనే ఏబీవీపీ పని చేస్తుందని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి రవీంద్ర,ఉపాధ్యక్షులు వసీఫ్ ఖాన్,సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్,సోషల్ మీడియా కన్వీనర్ అజాద్, నాయకులు రబ్బుల్, బిందు రాజ్,ఆదిత్య మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మెలియాపుట్టి లో అయోధ్య రామ మందిర ప్రథమ వార్షికోత్సవం



**మెలియాపుట్టి ప్రజా జ్యోతి జనవరి 12:** మెలియాపుట్టి మండలంలో భారతీయ జనతా పార్టీ నాయకులు అయోధ్యలో రామ మందిర ప్రాణప్రతిష్ట చేసి నేటికీ సంవత్సరం అయిన సందర్భంగా ప్రథమ వార్షికోత్సవం ఘనంగా జరిపారు. 7 లక్షల మంది బలిదానానికి 500 సంవత్సరాల నిరీక్షణకు యావత్ భారత దేశ హిందూ సోదరుల చిరకాల కోరికకు గుర్తింపుగా అయోధ్యలో రామ మందిరం ప్రాణప్రతిష్ట జరిగిన ఈరోజు మన దేశంలోనే అత్యంత మహోన్నతమైన రోజని, ఇలాంటి శుభదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు వసుంధర, నడసంద్ర, కోసమాల గ్రామాలలో భజన కార్యక్రమం నిర్వహించి, అందరిలో దేశభక్తి భగవంతుడిపై విశ్వాసం పెరిగేలా ఉపన్యాసాలు నినాదాలు చేస్తూ శ్రీరాముని చిత్రపటంతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సలాన రాఘవరావు, సలాన శరత్ కుమార్, సర్పంచ్ సంతోష్ మజ్జి,మాజీ సర్పంచ్ సంతోష్ మల్లిక్,వసుంధర సర్పంచ్ సలాన అప్పలనాయుడు

## యువతకు స్ఫూర్తి ప్రదాత వివేకానందుడు

**వివేకానంద ఆశయ సాధన దిశగా యువత కృషి చేయాలి**





**మెలియాపుట్టి ప్రజా జ్యోతి జనవరి 12:** మెలియాపుట్టి మండలం చాపర గ్రామంలో162వ స్వామి వివేకానంద జయంతి ఘనంగా జరుపుకున్నారు.భారతీయ సంస్కృతిని, హైందవ ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానంద నేటి యువతకు స్ఫూర్తిదాయకుడని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాన రాఘవరావు అన్నారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అప్పలరాజు, బోగేష్, పాపారావు ,జోగారావు, మాధవరావు, అడివయ్యా పాల్గొన్నారు.

## వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకం

**జిల్లా ఉద్యోగుల మరియు పెన్షనర్ల విభాగం అధ్యక్షులు పప్పల రాధాకృష్ణ**





**పొందూరు ,జనవరి 12 :** స్వామి వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకం అని తోలాపి సర్పంచ్ ప్రతినిధి ,జిల్లా ఉద్యోగుల మరియు పెన్షనర్ల విభాగం అధ్యక్షులు పప్పల రాధాకృష్ణ అన్నారు. పొందూరు మండలం తో లాపి గ్రామంలో స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పప్పల రాధాకృష్ణ వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాపితం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు.యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహనీయుడు అని కొనియాడారు. నేటి యువత ఆయన సూక్తులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కోటి పాత్రుని నారైన రావు , పప్పల కృష్ణారావు , జనసేన మండల ఉపాధ్యక్షులు పొన్నాడ బాలకృష్ణ , పొన్నాడ రాంబాబు , దుంపల యశోద రావు , దుంపల నారాయణ రావు , ఉపాధ్యక్షులు , స్కూల్ పిల్లలు , యువత పాల్గొన్నారు.

# తిరుమల భక్తులపై టీటీడీ బోర్డు వివక్ష విడాలి

## సిపిఐ రాష్ట్ర నాయకుడు జగదీష్

**గుంతకల్లు జనవరి 12 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** తిరుమల వెంకన్న దర్శనం కోసం వచ్చే సామాన్య భక్తులపై టీటీడీ బోర్డు వివక్ష విడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి. జగదీష్ పేర్కొన్నారు.ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎంపి, మంత్రులు.టీటీడీ బోర్డు సభ్యులు ఇచ్చే సిఫార్సు లేటర్లు పొందిన భక్తులకు ఎల్-2 వరకు దర్శనం చేసుకోనే అవకాశం కల్పిస్తారు.అదే కొన్ని గంటల పాటు క్యూలైన్ నిలబడి దర్శనం కోసం పోయే భక్తుల కు మాత్రం చాలా దూరం నుంచి దర్శనం కల్పిస్తారు. గతంలో ఈ విధంగా వివక్ష లేదని అందరిని ఎల్-2 గేట్ వరకు దర్శనం కలిగించే వారన్నారు.అదే గోల్డ్ టెంపుల్,పూరిలోని జగన్నాథ్ ఆలయం,జమ్ములోని వైష్ణవి మాత దేవాలయాలు ప్రముఖ క్షేత్రలే.అక్కడ ఈ విధమైన పద్ధతి,ఆచారం లేదన్నారు. మీరు లెటర్లు ప్రాధాన్యత ఇచ్చుకొండి కాకపోతే సామా న్య భక్తులకు కూడ ఇదే తరహాలో దర్శన భాగ్యము కల్పించాలన్నారు.తిరుమల ప్రతిష్టకు భంగం వాటిల్లేగా టీటీడీ బోర్డు వ్యవహరించ దని ఆయన విమర్శించారు. కేవలం రద్దీ సృష్టించడానికి వేలాది మంది భక్తులను గుమ్ముకునే విధంగా చేయడం,ఒకే సారి గేట్లు ఎత్తివేయడంతో ఈ దర్ఘటన జరిగిందన్నారు.ఈ ఘటనలో పాలక మండలం సభ్యులు, ఎగ్జిక్యూటివ్ అధికారి నిర్లక్ష్యం స్పష్టం కనబడిందన్నారు. తిరుమలకే అప్రతిష్టత,మచ్చ తెచ్చే విధంగా టీటీడీ బోర్డు




వ్యహరించదని విమర్శించా రు.కావున ప్రభుత్వం జోక్యం చేసుకుని టీటీడీ బోర్డులో సంస్కరణాలు తీసుకురావా లని డిమాండ్ చేశారు.అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్బన్ ఏరియాల్లో 2 సెంట్లు,రూరల్ ఏరియాల్లో 3 సెంట్లు స్థలం ఇస్తామన్నా రు.ఇంత వరకు అమలుకు నోచుకోలేదు.దీంతో వెంటనే ఈ పథకాన్ని అమలు చేయడంతోపాటు ఇళ్ల నిర్మాణాలకు ఇస్తామన్నా రూ.4 లక్షలును రూ.5 లక్షలకు పెంచలని డిమాండ్ చేశారు.ఈ విషయమై ఈ నెల 20 మున్సిపల్ కార్యాలయం వద్ద లబ్దిదారులతో ధర్నా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం. వీరభద్రస్వామి,సహాయ కార్యదర్శి మహేష్,పట్టణ, రూరల్ అధ్యక్షులు గోపినాథ్, రాముడాయల్,సహాయ కార్యదర్శి ఎస్ఎండీ గౌస్, నాయకులు వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మూడు రోజులు రథసప్తమి వేడుకలు నిర్వహించాలి



**మెలియాపుట్టి ప్రజా జ్యోతి జనవరి 12:** శ్రీకాకుళం ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత అరసవిల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు,అన్నారు. రథసప్తమి ఏర్పాట్లపై అరసవల్లి దేవస్థానం ప్రాంగణంలో కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, దేవాదయ శాఖ కమీషనర్ సత్యన్నారాయణ, కలెక్టర్ , ఎస్పీ స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో సులభతరంగా స్వామి దర్శనం కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## హిరమండల మండలంలో పలు సి.సి రోడ్డులు ప్రారంభించిన ఎమ్మెల్యే: ఎంజిఆర్

**58 లక్షల తో పూర్తిచేసిన సి.సి రోడ్లు**



**మెలియాపుట్టి ప్రజా జ్యోతి జనవరి 12:** పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఆదివారం నాడు పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు రోడ్లు ప్రారంభించారు.కల్లట నుండి జిల్లేడుపేట వరకు 15 లక్షలతో,యం.అవలింగి హైస్కూల్ నుండి పాత కోపరేటివ్ వరకు 10 లక్షలతో,కొత్త కోట నుండి గులుమూరు గ్రామం వరకు 38 లక్షలతో మొత్తం 58 లక్షల రూపాయిల వ్యయంతో పూర్తి చేసిన సి.సి రోడ్డును ప్రారంభించారు .అనంతరం గ్రామ ప్రజలతో కలిసి గ్రామంలో పర్యటించి వారియొక్క సమస్యలు తెలుసుకొని వాటి పై అధికారులతో మాట్లాడి సమస్య పరస్కారానికి కృషి చేస్తనన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయుకులు, కార్యకర్తలు, అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గున్నారు.

## మండలంలో రజస్వల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ: సలాన





**మెలియాపుట్టి ప్రజా జ్యోతి జనవరి 12:** మెలియాపుట్టి మండలంలో ఆదివారం నాడు మాజీ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సలాన మోహన్ రావు రజస్వల కార్యక్రమాలలో పాల్గొన్నారు. కొసమాల గ్రామానికి చెందిన అంకడాల సంపతిరావు కుమార్తె, మర్రిపాడు కె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చాపర మాధవరావు కుమార్తె ప్రధమ రజస్వల కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సోమేశ్వరరావు, పైడిరాజు, కామేశ్వరరావు, పాపారావు, అంకడాల వేణుగోపాలరావు, బొచ్చు ప్రసాదరావు, వెంకట్రావు, పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**గుంతకల్లు జనవరి 12 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** పట్టణంలోని మహేంద్ర కళ్యాణ మండపంలో వివాహ మహొత్సవ కార్యక్రమానికి గౌస్ భాషా ప్రత్యేక ఆహ్వానం మేరకు గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరుల ను ఆశీర్వదించి శుభాకాంక్ష లు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెదేపా శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కళ తప్పిన సంక్రాంతి





### ఇలాంటి పరిస్థితి ఎప్పుడు లేదు

**వ్యాపారస్తులు అరుణ**

సంక్రాంతి వస్తుందంటేనే వ్యాపారస్తులకు మంచి విక్రయాలు జరిగేవి. పిండివంటల కోసం కిరాణ షాపులు ఖాళీ లేక రద్దీగా ఉండవి. కానీ నేడు అందుకు భిన్నంగా ఎటువంటి వ్యాపారం లేదని , ఇటువంటి పరిస్థితులు గతంలో ఎన్నడూ నెలకొన్న దాఖలాలు లేవు. గత వైసిపి ప్రభుత్వానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి చాలా వ్యత్యాసం ఉంది. ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదు.

- నాడు సంక్షేమం...నేడు సంక్షోభం
- గ్రామాల్లో చిన్నబోయిన సంక్రాంతి పండుగ
- వరుస కష్టాలు ,నష్టాలతో రైతుల అవస్థలు
- వ్యాపారాలు లేక వ్యాపారస్తుల ఇక్కట్లు
- ప్రజల్లో తగ్గిన కొనుగోలు శక్తి
- కూటమి పాలనలో అందని సంక్షేమ ఫలాలు
- గతేడాది వైసిపి పాలనలో మ్రోగిన సంక్రాంతి మోత
- అడుగడుగునా సంక్షేమం తో విరజిల్లిన కుటుంబాలు
- వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు

### 9 గంటలకే దుకాణాలు మూత

**వ్యాపారస్తుడు సూర్యప్రకాష్**

గత ఏడాది రాత్రి 12 అయినా దుకాణాలు మూసి వేసేవాళ్ళం కాదు. ప్రస్తుతం వ్యాపారాలు లేక 9 గంటలకే షాపులు మూసివేస్తున్నాం. ఈ ఏడాది పూర్తిగా వ్యాపారం అడుగంటిపోయింది.

**శ్రీకాకుళం ,జనవరి 12 :** తెలుగువారి అతి పెద్ద పండుగ సంక్రాంతి .అటువంటి సంక్రాంతి పండుగను పేద,మధ్య ,సామాజిక వర్గాల ప్రజలు తమకు ఉన్నదాంట్లో ఆనందోత్సవాల మధ్య ఈ పండుగను జరుపుకునేవారు. కానీ ఈ ఏడాది మాత్రం కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగను దూరం చేసిందని వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు అన్నారు. ఒక వైపు పెరిగిన నిత్యావసర ధరలు , మరో వైపు అమలు కాని సూపర్ సిక్స్ పథకాలు దీంతో కొనుగోలు శక్తి లేక ప్రజలు డీలా పడిపోయారన్నారు.గత ఐదేళ్లలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరేదన్నారు. ఐదేళ్ల పాటు క్రమం తప్పకుండా రైతు భరోసా , అమ్మవడి , వైఎస్సార్ ఆసరా., వైఎస్సార్ చేయూత, విద్యార్థులకు వసతి దీవెన , జగనన్న చేదోడు , ఆటో డ్రైవర్లకు , చేనేత కార్మికులకు ఇలా అన్ని వర్గాల వారికి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా వైసిపి అండగా నిలిచిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఆ పథకాలన్నీ అటకెక్కాయని గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన సూపర్ సిక్స్ పథకాలు జాడే లేదని ఆయన విమర్శించారు. దీంతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందకపోవడం తో ప్రజల చూపు దుకాణాలకు దూరమైందన్నారు. కనీసం చంద్రబాబు పాలనలో సంక్రాంతి కానుక కు కూడా ప్రజలు నోచుకోలేకయారని ఆరోపించారు. ఒక్కప్పుడు వైసిపి పాలనలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో నవరత్నాలు పథకాలు ద్వారా అర్హులైన ప్రతీ ఒక్కరికీ తమ ఖాతాలకు నగదు జమ చేయబడటం తో సంతోషంతో ప్రజలు సంక్రాంతి పండుగను జరుపుకునేవారన్నారు .నిత్యావసర ధరలు ఇష్టానుసారంగా పెరగడంతో పేద మధ్య తరగతి ప్రజానీకం చేతిలో డబ్బులు లేక విలవిలలాడుతున్నారన్నారు . న్యూ ఇయర్ , సంక్రాంతి నుండి కిలకిలలాడిన మార్కెట్లు ఈ ఏడాది కొనుగోలు లేక బోసిపోయాయని ఆరోపించారు.గతంలో కంటే వ్యాపారాలు మంచిగా సాగుతాయి అనే ఆశ ఆశగానే మిగిలిపోయిందని వర్తక వ్యాపారస్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతులకు అందిస్తామన్న రూ. 20 వేలు అందక రైతులు వరుస కష్టాలు, నష్టాలతో దిగులు చెందుతున్నారని తెలిపా.రు గ్రామాల్లో ప్రభుత్వ పరంగా అందాల్సిన సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం గాలికోదిలేశారన్నారు. కూటమి పాలనలో ప్రజలకు ఈ ఐదేళ్ల లో కష్టాలు తప్పేలా లేవని మండిపడ్డారు.



వైఎస్ఆర్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ,రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు

### రైతులకు మిగిలిన నిరాశ

**కొంచాడ అప్పలనాయుడు ( రైతు )**

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడు నెలలు కావస్తున్నా గత ప్రభుత్వం కంటే అధికంగా ఏడాదికి రూ. 20 వేలు ఇస్తామన్న హామీ జాడే లేదు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కూటమి ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదు.అకాల వర్షాలకు తడిసిన ముద్దైన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వాలు ముందుకు రాకపోతే రైతులకు దిక్కెవరని , సంక్రాంతి అంటేనే రైతుల పండుగ అని అటువంటి పండుగను కూటమి రైతులకు దూరం చేసింది.



## చదలవాడ బాబి కుటుంబానికి మాజీ మంత్రి ముద్రగడ పరామర్శ



**కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి సొసైటీ మాజీ అధ్యక్షుడు చదలవాడ బాబి కుటుంబానికి మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం శనివారం పరామర్శించారు.బాబి మాతృమూర్తి చిన్నాదేవి శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న ముద్రగడ పద్మనాభం,బాబి తండ్రి చదలవాడ రాంబాబు, సోదరుడు చదలవాడ వేణుతోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.అలాగే జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు,జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్,కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,సీనియర్ రాజకీయ నాయకులు ఎస్ ఎస్ రామ్ కుమార్ బాబి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. బాబీ కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ముద్రగడ సోదరుడు ముద్రగడ చినబాబు,కాళ్ల సత్యనారాయణ,దోమాల గంగాధర్,కిర్లంపూడి మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు,చల్లా సత్యన్నారాయణ,ఆడారి బాబ్జి,జగపతినగరం ఉప సర్పంచ్ గౌతు జగన్నాధరావు,భూపాలపట్నం ప్రసాద్,కొల్లా రామకృష్ణ,కొల్లా కృష్ణ,సేనాపతి కన్నబాబు,ఇళ్ల అప్పారావు కాపు,కంచి లక్ష్మణ దొర, గొడే శేఖర్,బుజ్జి,కొల్లా సూరిబాబు,లంక మూర్తి, బిళ్ళకుర్తి శివాజి,నంది వెంకన్న,కాలపురెడ్డి, కాశీవిశ్వనాధం తదితరులు ఉన్నారు.

## పందెం కోళ్లను కొంత నగదును సీజ్ చేసిన నిజాం పట్నం ఎస్ ఐ



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** సంక్రాంతి పండుగ ముసుగులో నిర్వహించే అసాంఘిక కార్యకలాపాలైన కోడిపందాలు పేకాట ఇతర జూద క్రీడలను అరికట్టేందుకు బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ కోడి పందెం పేకాట ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలపై దాడులు చేసి
వారిని అదుపులోకి తీసుకున్నారు నిజాంపట్నం ఎస్సై తిరపతిరావుకు వచ్చిన పక్క సమాచారం మేరకు ఎస్సై సిబ్బందితో కలిసి నిజాంపట్నం మండలంలోని పల్లపట్ల గ్రామ పొలాలలో కోడి పందాలు నిర్వహిస్తున్న స్థావరంపై దాడి చేసి 5 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద రెండు పందెం కోళ్ళు రూ. 2250 నగదు స్వాధీనం చేసుకుని సీజ్ చెయ్యడం జరిగింది సంక్రాంతిని పురస్కరించుకొని ఎవరైనా కోడిపందాలు జూదం నిర్వహించిన యెడల కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని నిజాంపట్నం ఎస్సై తెలిపారు

## స్వామి వివేకానంద అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి



**జగ్గంపేట ప్రజా జ్యోతి ప్రతినిధి** జగ్గంపేట జనవరి 12: స్వామి వివేకానంద స్ఫూర్తిగా తీసుకోవాలని జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ భారతదేశము యొక్క ఖ్యాతిని ప్రపంచ దేశాలకు సాటి చెప్పిన యువకులు స్వామి వివేకానంద చిన్న వయసులోనే అన్ని మత గ్రంథాలు చదివారని జీవితంలో ధనం కోల్పోతే కుండ కోల్పోయినట్టు కానీ వ్యక్తిత్వం కోల్పోతే సర్వం కోల్పోయినట్లే అని భవిష్యత్తులో ఏమి జరుగుతుందో అని లెక్కపెట్టేవాడు దేనిని సాధించలేరు ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలి ప్రతి సంవత్సరం ఆయన జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా యువజన ఉత్సవాలు జరుపుకుంటారు ఆయన 39 సంవత్సరాలు వయసులోనే మరణించారని అన్నారు ఈ కార్యక్రమంలో రాజనాల శ్రీను సూరపరెడ్డి నరేష్ కాయల మణికంఠ రేవు శ్రీనివాస్ సాయి పాల్గొన్నారు

## స్వామి వివేకానందను అందరు స్ఫూర్తి గా తీసుకోవాలి



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రిపోర్టర్ శ్రీను** గజ్జినపూడి గ్రామం లో ఈరోజు స్వామి వేవకానంద జయంతి సందర్బంగా మంతెన పద్మనాభం రాజు గారు ఆధ్వర్యంలో నివాలి కార్యక్రమం జరిగింది,ఈ కార్యక్రమం లో కమీటీ సభ్యులు అందరు పాల్గొనే విజయవంతం చేశారు,

## సిసి రోడ్లు గోకులాల షెడ్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్య ప్రభ



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని గోకవరం నుండి పెద్దిపాలెం వేములపాలెం రౌతుపాలెం లంపక లోవ నుండి టీ రాయవరం వరకు ఆర్ అండ్ బి రోడ్లు సిసి రోడ్లు గోకులాల షెడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం ప్రత్తిపాడు శాసనసభ్యురాలు పరుపుల సత్యప్రభ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ ప్రజలు గ్రామాలు అభివృద్ధి చెందాలని కార్యక్రమాలు చేపట్టారు గత ప్రభుత్వంలో కొంటబడిన అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉంటారని ఎమ్మెల్యే తెలిపారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే ఇంత పెద్ద ఎత్తున గోకులాల షెడ్లు సిసి రోడ్లు అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని చెప్పారు గోకులాల షెడ్లతో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందటమే కాకుండా రైతుకు ఆర్థికంగా చేదోడుగా ఉంటుందని పేర్కొన్నారు ప్రతి గ్రామాల్లో ప్రతి మండలాల్లో నిర్మించిన గోకులాల షెడ్లు సిసి రోడ్లు పలు ఆర్ అండ్ బి రోడ్లు నా చేతులతో ప్రారంభించటం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పలు గ్రామాల కూటమి నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కోడి పందాల బరులు ధ్వంసం చేసిన ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మికాంతం



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో కోడి పందాలకు సిద్ధం చేస్తున్న ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి,శరభవరం గ్రామాల్లో ఉన్న బరులను ప్రత్తిపాడు ఎస్ఐ ఎస్ లక్ష్మీకాంతం తన సిబ్బందితో కలిసి ధ్వంసం చేశారు.సోమవారం నుండి ప్రారంభం కానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జరిగే కోడిపందాలకు ఏర్పాటు చేయుచున్న కోడి పందాల బరులను ధ్వంసం చేసి,బరులు వేసే వారిని ఎస్సై లక్ష్మి కాంతం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మీకాంతం మాట్లాడుతూ గతంలో కోడి పందాలు నిర్వహించిన వారిపై నిఘా ఉంచామని, ప్రతిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందాలు, గుండాట,రికార్డింగ్ డాన్స్ వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

## రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీల విజేతని సన్మానించిన ముదునూరి



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పందెం పోటీలలో జూనియర్ విభాగంలో మొదటి స్థానం సాధించిన జువ్వల సత్తిబాబుని వైసీపీ నాయకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీ రాజు స్వగృహంలో అభినందించి, 5000 రూపాయల చెక్కు మరియు దుస్తులను ఇచ్చి దుస్సాలవాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముదునూరి సీతారామరాజు,ఎంపీటీసీ 1 జువ్వల బాబులు ఎంపీటీసీ 3 నానిపల్లి చంటి,కోలా తాతబాబు,చేకూరి రాంబాబు,బొల్లు నాగేశ్వరరావు,పోకనాటి వెంకటేశ్వరావు,
జువ్వల దొరబాబు,దొడ్డిపట్ల లచ్చారావు,తుపాటి బాబ్జి,మద్రి సుబ్బారావు,బొల్లు రాజారావు,గోనగాని రామకృష్ణ, బొల్లు బాబ్జి,బొల్లు సత్తలు, దొడ్డిపట్ల కృష్ణ,గుమ్మిడి రామకృష్ణ,దాడి పుత్రయ్య,సిద్ధ అప్పలరాజు,కుప్పిన శ్రీను, నరసింహమూర్తి,బొమ్మిడి రావణ,బొల్లు నల్లబ్బాయి, కేశవరపు శ్రీను,దామలంక బాబ్జి,జువ్వల సత్యనారాయణ, కోన బాబ్జి,పెండియాల అబ్బు, తిమ్మిశెట్టి రాజాజువ్వల ముసయ్య,యాళ్ల యేసు,రాపా అప్పన్న, ముడదా యేసు, ముడదా గోపి తదితరులు పాల్గొన్నారు

## శాశ్వత సభ్యత్వం తీసుకున్న టిడిపి వాల్మీకి సాధికార కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి మస్తానప్ప



గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి: గుంతకల్లు నియోజకవర్గం
గత నెల రోజులకు పైగా జరుగుతున్న టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లొ భాగంగా 1,000,00/- రూపాయలులి చెల్లించి శాశ్వత సభ్యుడిగా తన పేరు నమోదు చేయించుకున్న, సీనియర్ నాయకుడు తలారి మస్తానప్ప (టిడిపి వాల్మీకి సాధికార కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి)

## మృతి చెందిన కుటుంబానికి గుమ్మనూరు ఈశ్వర్ సహకారంతో ఆర్థిక సహాయం



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తెలుగుదేశం పార్టీ నాయకులు. పామిడి మండలం రామగిరి గ్రామానికి చెందిన వడ్డే సుంకన్న గత నాలుగు నెలల క్రితమే మరణించారు సుంకన్న భార్య శుక్రవారం మరణించడంతో సుంకన్న ఈశ్వరమ్మ దంపతులకు ముగ్గురు కుమార్తెలు ఉండడంతో ఇంటి పెద్దవారైనా తల్లిదండ్రులు మరణించడంతో మరణించిన వారి కుమార్తెలను దృష్టిలో పెట్టుకొని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు రామగిరి టిడిపి యూత్ ద్వారా 5000 రూపాయలు మరియు ఒక రైస్ ప్యాకెట్ శనివారం అందించడం జరిగింది. తెదేపా యూత్ లీడర్లు మాట్లాడుతూ ఇంత చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోవడం బాధాకరమని ఎమ్మెల్యే సహకార%శీ% ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అయగ్రీవ రామచంద్ర బి నరసింహులు పెద్దరాయుడు బి ఈశ్వరియ్య పాల్గొన్నారు

## వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా చింతాడ సత్యప్రసాద్

**– మాజీ స్పీకర్ తమ్మినేనిని మర్యాదపూర్వకంగా కలిసిన చింతాడ**



**పొందూరు ,జనవరి 12 :** పొందూరు మండలం గోకర్ణ పల్లి గ్రామానికి చెందిన చింతాడ సత్యప్రసాద్ ను వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా వైసిపి అధిష్ఠానం నియమించింది. ఈయన ఎంపీటీసీ సభ్యునిగా ఐదు సంవత్సరాలు , నీటి సంఘం అధ్యక్షునిగా ఐదు సంవత్సరాలు , పి. ఎ.సి.ఎస్ డైరెక్టర్ గా ఎనిమిది సంవత్సరాలు సేవలను అందజేశారు. 2019 ఎన్నికల్లో పార్టీ విజయానికి తనదైన శైలిలో ప్రజలతో మమేకమై తన వంతు కృషిని అందించారు. సత్యప్రసాద్ సతీమణి చింతాడ మాధురి ప్రస్తుతం గోకర్ణ పల్లి సర్పంచ్ గా విధులు నిర్వహిస్తున్నారు. పార్టీ బలోపేతానికి వీరు చేస్తున్న కృషిని గుర్తించి వైసిపి పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చింతాడ సత్యప్రసాద్ కు వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాజీ స్పీకర్ , వైకాపా శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ పరిశీలకులు అయినటువంటి తమ్మినేని సీతారాం ను మర్యాదపూర్వకంగా కలిసి, తమ్మినేనిను శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చింతాడ సత్యప్రసాద్ మాట్లాడుతూ తనను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డికి ,జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ కు , మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కు , ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీకి పూర్వ వైభవంగా తీసుకు వచ్చేలా అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ యన నియామకం పట్ల పలువురు వైకాపా నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది - ఎమ్మెల్యే



**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల నియోజకవర్గంలో లోని కర్లపాలెం మండలం ఎట్రా వారి పాలెం దమ్మనివారి పాలెం పిట్టలవానిపాలెం మండలం కాజీ పాలెం గ్రామం పోతన కట్ట వారి పాలెం మంతెన వారి పాలెం భవనం వారి పాలెం కోమలి గ్రామం పిట్టువారిపాలెం పలు గ్రామాలలోని సిసి రోడ్లు గోకులాల షెడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా గోకులాల షెడ్లు సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు గోకులాల షెడ్ల వలన గ్రామాలలో పాడి పరిశ్రమతో రైతు ఆర్థికంగా బలపడటమే కాకుండా ఆ గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మండలాల కూటమి నాయకులు సర్పంచులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మూలాలను మరవొద్దు







- భారతీయ సంస్కృతి పునరుజ్జీవనానికి కృషి చేద్దాం
- మాతృభాషను ప్రేమిద్దాం
- ప్రకృతిని కాపాడుకుందాం
- భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు
- 'ద వెన్యూ' ఫంక్షన్ హాల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**హైదరాబాద్: జనవరి 12:** మన మూలాలను మరచిపోకూడదని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చెప్పారు. మన మూలాల్లో గొప్ప సంస్కృతి ఉందని, గొప్ప సామాజిక, ధార్మిక విలువలున్నాయని అన్నారు. ఆదివారం ఆయన హైదరాబాద్ అజీజ్ నగర్ వద్ద ఉన్న 'ద వెన్యూ ఫంక్షన్ హాల్' లో స్వర్ణభారత్ ట్రస్ట్ నిర్వహించిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కన్నతల్లిని, జన్మభూమిని, మాతృదేశాన్ని మరవకూడదు. మనం తెలుగువారం. తెలుగులోనే మాట్లాడుకుందాం. ఇంగ్లిష్ భాష నేర్చుకోవచ్చు, ఆ భాషలో మాట్లాడవచ్చు. కానీ ఇంగ్లిష్ వారిలా మారవద్దు. వారి సంస్కృతికి బానిసలు కావద్దు." అని స్పష్టం చేశారు. పండగలు సమైక్యతా భావాన్ని బోధిస్తాయని వెంకయ్యనాయుడు చెప్పారు. సంక్రాంతి పండగ అంటే ప్రకృతిని పూజించే, ప్రృకృతిని ఆరాధించే, ప్రకృతిని ప్రేమించే పండగ అని అన్నారు. "చీమలకు చక్కెర పెట్టి, పశువులకు దండం పెట్టే సంస్కృతి మనది. ఆ సంస్కృతిని మరవద్దు." అని సూచించారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే రోజే సంక్రాంతి అని, సూర్యుడే మన జీవితానికి వెలుగు అని శ్రీ వెంకయ్యనాయుడు చెప్పారు. "ఉదయం తలుపు తీయగానే సూర్యుడి కిరణాలతో ఇంట్లోకి వెలుగు వస్తుంది. అలాగే సూర్యుడితో మన జీవనం మమేకమయితే మన జీవితంలోకి వెలుగులు వస్తాయి. పిల్లలందరూ సూర్యోదయానికి పూర్వమే నిద్ర లేవడం అలవాటు చేసుకోవాలి. సూర్యరశ్మి వంటికి తగలాలి." అని చెప్పారు. అందరూ సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలని, అప్పుడు అంతా మంచే జరుగుతుందని అన్నారు. అంతకు ముందు తెలుగుదనం ఉట్టిపడేలా, పల్లె వాతావరణం కళ్లకు కట్టేలా ద వెన్యూ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను శ్రీ వెంకయ్యనాయుడు గారు తన సతీమణి ఉషమ్మగారు, ఇతర కుటుంబసభ్యులతో కలిసి సందర్శించారు. హరిదాసు సంకీర్తనలు, భోగిమంటలు, గాలిపటాలతో ఆవరణ కళకళలాడింది. వెంకయ్యనాయుడు దంపతులు ఎంతో ఉత్సాహంతో గాలిపటాలను ఎగరవేశారు. పాతకాలపు మంచాలపై కుటుంబసభ్యులతో కలిసి కూర్చొని తాము పల్లెలో గడిపిన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. వ్యవసాయ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఎడ్లబండి, రోళ్లు, రోకళ్లు, తిరగలి తదితర ఉపకరణాల ప్రదర్శన ఆకట్టుకుంది. పల్లె సంస్కృతిని గుర్తు చేస్తూ చక్కటి ఏర్పాట్లు చేశారని ద వెన్యూ ఫంక్షన్ హాల్ యజమాని తుమ్మల సంపత్ ను అభినందించారు. ఈ సందర్భంగా సంక్రాంతి ప్రాశస్త్యాన్ని ఆధ్యాత్మిక, లౌకిక కోణంలో శతావధాని శ్రీ ఆముదాల మురళి వివరించారు. తెలుగు జానపద వైభవాన్ని, సంక్రాంతి వైభవాన్ని కళ్ళకు కట్టేలా తమ గానము, జానపద నృత్య ప్రదర్శనతో డాక్టర్ లింగా శ్రీనివాస్ బృందం అలరించింది. తెలుగు పద్యగానంతో చిరంజీవి విష్ణుభట్ల కార్తీక్ అలరించాడు. స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి దీపావెంకట్ వందన సమర్పణ చేశారు. అంతకుముందు తుమ్మేటి రఘోత్తమ్ రెడ్డి , మరికొందరు రచనలతో రైతునేస్తం వారు ప్రచురించిన 'వందని వంటలు', రఘోత్తమరెడ్డిగారి 'మిద్దెతోట ' పుస్తకానికి హిందీ అనువాదమైన 'బాగ్ వని' పుస్తకాలను వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. సంక్రాంతి సంబరాల్లో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి, అనకాపల్లి ఎంపీ సి.ఎం.రమేశ్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, వై.ఎస్.చౌదరి, డీఆర్డీవో పూర్వఛైర్మన్ సతీశ్ రెడ్డి, ప్రముఖ చలనచిత్ర నటుడు బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు

శ్రీ చైతన్యలో సంక్రాంతి సంబరాలు

సుబ్బారెడ్డి ఏజీఎం శ్రీ చైతన్య సంస్థలు





**అనంతపురం జనవరి 12:** అనంతపురం నగరం కోర్టు రోడ్ శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుబ్బారెడ్డి ఏజియం పాల్గొన్నారు విద్యార్థులకు తల్లిదండ్రులకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటే నూతన క్రాంతి ధనస్సు రాశి నుంచి సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రమణం అంటారు దీనినే మనము సంక్రాంతి పండుగగా జరుపుకుంటాము ఈ పండుగను మనము మూడు రోజులు జరుపుకుంటామని మొదటిరోజు భోగి ఈ రోజున మనము భోగి మంటలు వెలిగించి వాటిలో ఇంట్లో ఉండే పాత వస్తువులను వేసి కొత్త వాటి ద్వారా కొత్త జీవితం ఆరంభించడానికి గుర్తుగా భోగి మంటలు వెలిగిస్తారని సాయంత్రం సమయంలో కొంతమంది బొమ్మల కొలువును కూడా ఏర్పాటు చేస్తారు రెండవ రోజు సంక్రాంతి ఈ రోజున మనము తీపి వంటకాలను చేసి పితృతర్పణాలు ఇస్తారు ఇంకొక ముఖ్య ఘట్టం హరిదాసులు గంగిరెద్దులను ఇంటింటికి తిప్పుతూ సందడి చేస్తారు ఇంటికి వచ్చిన కొత్త ధాన్యాన్ని హరిదాసులకు సమర్పిస్తారు మూడవరోజు కనుమ రోజున రైతులు తమకు వ్యవసాయంలో ఎంతో సహకరించిన ఎద్దులను అందంగా అలంకరించి పశువులకు శుభాకాంక్షలు తెలుపుతారు కొన్ని ప్రాంతాల్లో కోడి పందేలు కూడా నిర్వహిస్తారు సంక్రాంతి పండుగ పిల్లలందరికీ ప్రత్యేకమైన పండుగ ఈ పండగ రోజున పిల్లలు గాలిపటాలు ఎగురవేస్తూ సందడి చేస్తారు అని సంక్రాంతి పండుగ గురించి పిల్లలకి తెలియజేశారు అనంతరం పిల్లలకి భోగి పళ్ళు పిల్లల తలపై పోసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సు%శీ%, ఏవో గోపాల్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఇర్షాద్, డీన్లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్, ప్రైమరీ ఇంచార్జ్ భారతి అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ప్రైవేటు బస్సు చార్జీలపై ఈ అజమాయిషీ ఏమిటో....

సినీ టికెట్ రేట్ల పై అదుపు ఏది ...



**విజయవాడ, జనవరి 12:(నిమ్మరాజు చలపతిరావు):** సంక్రాంతి తెలుగువారి పర్వదినం విమానాలు..... రైళ్ళు.... బస్సులు.... టాక్సీలు.... రద్దీ రద్దీ. ఇది ఈనాటిది కాదు గత కొన్ని ఏళ్లుగా చూస్తున్నదే.... అయితే సరైన ముందస్తు ప్రణాళిక లేదు. ఉదాఃఎ విమాన ఛార్జి హైదరాబాద్ - విశాఖ మధ్య 4 నాలుగు వేల రూపాయలు నుంచి రూపాయల 17 వేలకు చేరింది. పట్టించుకునేవారు లేరు.

ఇక ప్రైవేటు బస్సులో హైదరాబాద్ నుంచి విజయవాడకి 2000 పైన చార్జి చేస్తున్నారు ఇదంతా బాగుంది. రవాణా శాఖ - పోలీస్ శాఖ అధికారులు మాత్రం రేట్లు పెంచితే కేసులు పెట్టీ సీజ్ చేస్తున్నామని హెచ్చరికలు చేస్తున్నారు. అసలు వీరికి ఈ అధికారం ఉందా.... బస్సులు జాతీయకరణ తదుపరి ప్రైవేటు బస్సులు కాంట్రాక్ట్ క్యారేజీ గానే నడవాలి.. విడివిడిగా టికెట్లు విక్రయించరాదు. ఒక పాయింట్ నుంచి మరో పాయింట్ కు మాత్రమే వెళ్ళాలి ప్రభుత్వం నేడు టికెట్ రేటు పెంచవద్దని చెబుతున్నది అంటే ఆర్టీసీకి సమానంతరంగా స్టేజ్ క్యారేజ్ గానే నడిపిస్తున్నట్లు అర్థమవుతుంది.

## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నివాళు లర్పించిన మంత్రి సవితమ్మ

**పెనుగొండ జనవరి 12 :** యువతకు స్ఫూర్తి ప్రదాత నేటి తరానికి మార్గదర్శకులు స్వామి వివేకానంద గారు చేసిన సేవలు నేటి యువతకు ఎంతగానో ఉపయోగపడతాయని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వామి వివేకానంద గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గోరంట్ల మండల కూటమి నాయకులతో కలిసి నివాళు లర్పించిన మంత్రి సవితమ్మ ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద దేశాభివృద్ధిలో కీలకం యువత అని, అలాంటి శక్తికి స్ఫూర్తి స్వామి వివేకానంద గారని తెలియ చేసిన మంత్రి సవితమ్మ దేశ విదేశాల్లో ఉన్న భారతీయ యువతను ప్రసంగాలతో, రచనతో ఉత్తేజపరిచారని, ఎదిగే స్ఫూర్తిని రగిలింప చేశారని, స్వాతంత్ర్య సమరం వైపు నడిచేలా దశా దిశా చేసారని అన్నారు. అత్యంత ఎక్కువ మంది ఉన్న భారతదేశంలో యువత స్వామి వివేకా నంద గారి అడుగుజాడల్లో నడుచుకోవాలన్న మంత్రి సవితమ్మ .... సూచించారు

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో టి. భవేశ్ కు బంగారు పతకం



**రాప్తాడు, జనవరి 12:** బాపట్ల జిల్లా రేపల్లెలో ఈనెల 11, 12 వ తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్-2025 పోటీల్లో అనంతపురానికి చెందిన డాక్టర్ లక్ష్మీనరసప్ప, మమత దంపతుల కుమారుడు అండర్-10 విభాగంలో బంగారు పతకాన్ని సాధించారు. ఈ విద్యార్థి వయస్సు కేవలం 9 ఏళ్ళు. గత మూడేళ్ళ నుండి మనీంద్ర మాస్టర్ ఆధ్వర్యంలో ఎంబి తైక్వాండో అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. ఈ రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకాన్ని సాధించడంతోపాటు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించడం గమనార్హం. ఏడేళ్ళ వయసులోనే తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (టి.ఎఫ్.ఐ), ఏపీ తైక్వాండో అసోసియేషన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ వారిచే ఎల్లో బెల్ట్ మరియు గ్రీన్ బెల్ట్ తో గుర్తింపు పొందాడు. గత ఏడాది ప్రకాశం జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో కూడా బ్రాంజ్ మెడల్ తోపాటు జిల్లా, రాష్ట్రస్థాయిలో వివిధ రకాల పతకాలతో మెరిశాడు. విద్యార్థి సాధించిన ఈ ఘనతకు తల్లిదండ్రులు, మాస్టారు హర్షం వ్యక్తం చేశారు.

## అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

పల్లెనిద్ర కార్యక్రమాలలో ఆయా పోలీసులులి

సమస్యాత్మక గ్రామాలు/కాలనీలలో పోలీసుల పల్లెనిద్రలులి

గ్రామాల్లోని తాజా సమస్యలపై దృష్టి... పరిష్కారానికి కృషి







అనంత జిల్లా ఎస్పీ పి జగదీష్

**అనంతపురం జనవరి 12:** అనంతపురం జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండండి అంటూ అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఒక నూతన కార్యక్రమాన్ని తీసుకుంది అనంతపురం జిల్లాలోని అన్ని ప్రాంతాలలో పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్ని చైతన్యవంతులు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ తెలిపారు జిల్లాలోని ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి అక్కడ ప్రజలను చైతన్యవంతులు చేస్తూ సమావేశాలు నిర్వహిస్తూ జిల్లా పోలీస్ శాఖ ముందుకెళ్తుంది జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోలీస్ శాఖ విస్తృతంగా ఈ కార్యక్రమానికి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. జిల్లా ఎస్పీ పి.జగదీష్ గారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలు/కాలనీలలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడి తాజా సమస్యలపై ఆరా తీశారు. సమస్యలు తీవ్రం కాకుండా ప్రారంభ దశలోనే పరిష్కారానికి కృషి చేస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని. జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారు.. ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ జగదీష్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, మత్తు పదార్థాల అనర్థాలు %ఉ% సైబర్ మోసాలు గురించి అవగాహన చేశారు. డిజిటల్ అరెస్టు, లోన్ యాప్ ఫ్రాడ్స్, ఏపికె ఫైల్స్ ఫ్రాడ్స్ , తదితర మోసాలు గురించి వివరించారు. డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదని...అపరిచితుల కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని ప్రజలకు సూచించారు. లివవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు జిల్లా ఎస్పీ జగదీష్ సూచించారు

## జిబిఆర్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**తూర్పుగోదావరి జిల్లా జనవరి 12:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన ఉత్సవాల్లో భాగంగా జిబిఆర్ ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులు ,జిబిఆర్ కళాశాల ప్రక్కనగల స్వామి వివేకానంద కాంస్య విగ్రహానికి పుష్పగుచ్చాల నుంచి స్వామి వివేకానంద జయంతి వేడుకను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద చికాగోలో చేసిన ప్రసంగం గురించి, యువతకు ఆదర్శప్రాయమైన ఆయన బాల్యంలోని కొన్ని సంఘటనలు ఈ సందర్భంగా ప్రస్తావించి వారి యొక్క కీర్తిని కొనియాడారు ఆయన సూచించిన మానవసేవయే మాధవసేవ సూక్తిని యువత అనుసరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉపాధ్యాయులు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి ,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పిఆర్ఎల్ స్వామి ,కోఆర్డినేటర్ సిహెచ్ ఆనందరావు, కెమిస్ట్రీ అధ్యాపకులు పి సోమశేఖర్, అనపర్తి శ్రీ రామకృష్ణాసేవ సమితి సభ్యులు, కార్యదర్శిలు మల్లిడి శ్రీనివాసరెడ్డి లెఫ్ట్, చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు


# నోటీసులతో హైడ్రా సరేనా

**హైదరాబాద్ :** హైడ్రా అధికారులు తొలుత హడావిడి చేశారు. దానిని చూసి అందరూ నిజమేనని అనుకున్నారు. ఇక హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలన్నీ కూలిపోతాయని భావించారు. కానీ అది భ్రమేనని తేలింది. ఎందుకుంటే అనేకమంది రాజకీయ నాయకులు అక్రమ కట్టడాల జోలికి ఇక హైడ్రా వెళ్లే అవకాశాలు కనిపించడం లేదు. బిల్డర్లు, సాధారణ ప్రజలకు చెందిన ఆస్తులపై మాత్రమే హైడ్రా బుల్ డోజర్లు దూసుకెళుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే కొత్తలో హైడ్రా అధికారులు చూపిన ఉత్సాహం మాత్రం ఇప్పుడు కనిపించడం లేదు. పైగా రాజకీయ నేతల ఆక్రమణలను కూడా వదిలేది లేదని చెప్పిన అధికారుల కనీసం వాటికి నోటీసులు ఇచ్చే ప్రయత్నం కూడా చేయకపోవడంతో వాటి కూల్చివేతలు భ్రమేనని తేలింది.. ఒవైసీకి చెందిన కళాశాల అక్రమ నిర్మాణమని గతంలో హైడ్రా అధికారులు ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ నేత మల్లారెడ్డికి చెందిన కళశాల భవనాలు కూడా ఆక్రమణ చేసినవేనని నిర్ధారించినట్లు హైడ్రా అధికారులు తెలిపారు. కానీ కళాశాలలకు సెలవుల సమయంలో వాటిని కూల్చివేస్తామని, విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం కూల్చివేయడం లేదని నాలుగైదు నెలల క్రితం ప్రకటించారు. జనం కూడా నిజమేనని అనుకున్నారు. ఇది రాజకీయంగా కూడా విమర్శలు పెద్దయెత్తున విమర్శించాయి. ఒవైసీ బ్రదర్స్ కూడా హైడ్రాపై నిప్పులు చెరిగారు. చెరువులను ఆక్రమించి నిర్మించారనుకుంటే ముందు సచివాలయాన్ని కూల్చివేయాలని కూడా వారు సవాల్ విసిరారుఅయితే ఇటీవల కాలంలో ఒవైసీ సోదరులు అధికార కాంగ్రెస్ కు దగ్గరయ్యారు. రేవంత్, ఒవైసీ సోదరులు కలసి ఈ మధ్య ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. త్వరలోనే పాతబస్తీకి చెందిన ఎంఐఎం ఎమ్మెల్యేలతో తాను సచివాలయంలో సమావేశమై అక్కడి సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. అంత వరకూ ఓకే కానీ, ఎన్నికల వరకే రాజకీయాలు అని, తర్వాత తామంతా భాయ్.. భాయ్ అని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించడంతో ఇక హైడ్రా బుల్ డోజర్ రాజకీయ నేతల అక్రమ నిర్మణాల వైపు వెళ్లదని చూచాయగా అర్థమయింది. దీంతో పాటు ప్రయివేటు సంస్థలకు చెందిన ఆస్తులపైనే ఎక్కువ దృష్టిపెడుతూ తామేంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నట్లు బిల్డప్ ఇస్తుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. హైడ్రాకు కూడా రాజకీయ రంగు పులుముకుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అలాగే మల్లారెడ్డి కళాశాల విషయంలోనూ అదే జరగొచ్చు. అందుకే హడావిడిగా చేసే ఆర్భాటపు ప్రకటనలను నమ్మితే ఇలాగే ఉంటుందని సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. ఎఫ్.టి.ఎల్. బఫర్ జోన్ పరిధిలో ఉన్నవాటిని కూల్చివేస్తామన్న హైడ్రా అధికారులు ఇప్పుడు పీచే ముఢ్ అన్నట్లుగానే కనపడుతుంది.




# అధికారులతో పాటు ఎవరినీ వదిలిపెట్టం.. పాడి కౌశిక్ రెడ్డి వార్నింగ్

నిధులు అడిగితే కాంగ్రెస్ నేతలు దౌర్జన్యం చేస్తున్నారని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి తెలిపారు. తన నియోజకవర్గంలో 50 శాతమే రుణమాఫీ జరిగిందని తెలిపారు. మిగతా 50 శాతం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశానని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో 18,500 కుటుంబాలకు దళిత బంధు ఇచ్చామని గుర్తుచేశారు. రెండో విడత దళితబంధు ఇవ్వాలని కోరామని చెప్పారు. మీరు బెదిరిస్తే భయపడేవాళ్లు ఎవరూ లేరని కాంగ్రెస్ నేతలను పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. రైతుల పక్షాన నిలబడుతామని స్పష్టం చేశారు. రూ.15 వేల రైతు భరోసా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అమ్ముడుపోయారని ఆరోపించారు. ఎమ్మెల్యే పదవి సంజయ్‌కు కేసీఆర్ పెట్టిన భిక్ష అని అన్నారు. దమ్ముంటే సంజయ్ రాజీనామా చేసి కాంగ్రెస్ టికెట్‌తో గెలవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేని అంటూ చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్ తరఫున మాట్లాడితే మేం చూస్తూ కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఏ పార్టీ అని అడిగితే దాడి చేసినట్టా అని నిలదీశారు. వందల మంది పోలీసులతో నన్ను లాక్కొచ్చారని చెప్పారు. కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన స్పష్టంచేశారు. మూడేళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు అధికారులతో పాటు ఎవరినీ వదిలేది లేదని స్పష్టం చేశారు. పోలీసులకు కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు.



కరీంనగర్ కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. ప్రభుత్వ పథకాల గురించి చర్చ సమయంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడారు. ఈ సందర్భంగా సంజయ్‌ను కౌశిక్ రెడ్డి నిలదీశారు. ఏ పార్టీ తరఫున మాట్లాడుతున్నావంటూ ప్రశ్నించారు. దళితులు, రైతుల పక్షాన కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. దీంతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహానికి గురయ్యారు. ఈ క్రమంలో పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య వాగ్వాదం నెలకొంది. అది కాస్త తోపులాటకు దారితీయడంతో కౌశిక్ రెడ్డిని పోలీసులు బలవంతంగా బయటకు తీసుకెళ్లారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆయన్ను పోలీసులు బలవంతంగా బయటకు లాక్కెళ్లడం గమనార్హం.

## స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి.. హరీశ్‌రావు పిలుపు



స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని యువతకు మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. హిందూ మత ఔన్నత్యాన్ని, భారత దేశ సాంస్కృతిక, చారిత్రక వారసత్వం, వైభవాన్ని ప్రపంచ సర్వమత మహాసభలో స్వామి వివేకానంద చాటి చెప్పారని హరీశ్‌రావు అన్నారు. తన ప్రసంగాలతో భారత జాతిని మేల్కొల్పారని తెలిపారు. దేశ యువతలో ఆత్మ విశ్వాసాన్ని నింపడంతో పాటు వారికి కర్తవ్యాన్ని బోధించారని చెప్పారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగించాలన్నారు. అంతకుముందు ఉమ్మడి నల్గొండ జిల్లా సహా హైదరాబాద్‌లో లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎక్కడిక్కడ అరెస్టులు చేయడాన్ని, గృహ నిర్బంధం చేయడాన్ని హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడులను నిరసిస్తూ జిల్లా కేంద్రంలో చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు అక్రమ అరెస్టులకు తెర లేపడం దుర్మార్గమని మండిపడ్డారు. పోలీసు బలం ఉపయోగించి, ప్రతిపక్షాలను అణిచివేయా లని చూడటం అప్రజాస్వామికమని అన్నారు. అక్రమ అరెస్టులు చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్ ఉన్నాయి




నిజామాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్ ఉన్నాయి. అందుకే మైనారిటీల పట్ల ముఖ్యమంత్రి వివక్ష చూపుతున్నట్లున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గాంధీల కుటుంబాన్ని చూసి మైనారిటీలు కాంగ్రెస్ కు ఓట్లు వేశారు . కానీ, ఇప్పుడు మైనారిటీల నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీ వమ్ము చేస్తున్నదని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఒక్క మతకల్లోలం కూడా జరగలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక మతకల్లోలాలు జరిగాయని ఆరోపించారు. మతకల్లోలాలను నిరోధించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని? ప్రశ్నించారు. గంగా జమునా తెహజీబ్‌లా ఉన్న తెలంగాణలో చిచ్చుపెడుతున్నారు. మైనారిటీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని మండిపడ్డారు. మైనారిటీ డిక్లరేషన్ అమలు ఏమైంది? మైనారిటీ డిక్లరేషన్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మైనారిటీలకు కేటాయించిన బడ్జెట్‌లో కనీసం 25 శాతం కూడా ఖర్చు చేయలేదన్నారు. రూ.3000 వేల కోట్లు కేటాయించి కేవలం రూ.700 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. షాదీ ముబారక్ కింద రూ.1.6 లక్షలతో పాటు తులం బంగారం ఇస్తామని ఎగ్గొట్టారని విమర్శించారు. నిజామాబాద్‌లో తబ్లిఖీ జమాత్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అన్ని ఏర్పాట్లు చేయాలి. బీఆర్ఎస్ హయాంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు.

## పిల్లలకు భోగి పండ్లు ఎందుకు పోస్తారు? పురాణాలు ఏం చెబుతున్నాయి?



తెలుగు రాష్ట్రాల ప్రజలు జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరుపుకునే ఈ సంబురాల్లో భాగంగా మొదటి రోజు భోగి పండుగ నిర్వహిస్తారు. ఇది ముఖ్యంగా వ్యవసాయం ఆధారంగా జీవనం సాగించే రైతుల పండుగ. ప్రతి లోగిలి ధాన్యరాశులతో కళకళలాడుతూ దర్శనమిస్తుంది. గతంలో అనుభవించిన కష్టాలకు ముగింపు పలుకుతూ 'భోగి'తో భోగ భాగ్యాలను తమ జీవితంలోకి ఆహ్వానిస్తారు. గోదాదేవి రంగనాథుణ్ని చేపట్టిన రోజు కూడా ఇదే. భోగి నాడు చిన్నపిల్లలకు భోగి పండ్లు పోసే సంప్రదాయం ఉన్నది. ఈ సంప్రదాయం వెనుక ఆరోగ్యకరమైన కారణం కూడా ఉంది. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. రేగు పండ్లను తల మీద పోయడం వల్ల పిల్లల మీద ఉన్న చెడు దృష్టి తొలగిపోయి నారాయణుడి అనుగ్రహం లభిస్తుందని భావిస్తారు. తల పైభాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. భోగి పండ్లను పోసి దాన్ని ప్రేరేపితం చేస్తే, పిల్లల్లో జ్ఞానం పెరుగుతుందని ఒక నమ్మకం. రేగుపండ్లు, చెరకుగడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణేలను భోగి పండ్లుగా వాడతారు. రేగు పండ్లకు బదరీఫలాలని పేరు. శివుణ్ని ప్రసన్నం చేసుకోవడానికి నర, నారాయణులు బదరికావనంలో తపస్సు చేస్తుండగా, వారి తలల మీద దేవతలు బదరీ ఫలాలను కురిపించారట. ఆనాటి సంఘటనకు ప్రతీకగా పిల్లలను నారాయణుడిగా భావించి భోగి పండ్లను పోసే సంప్రదాయం ఏర్పడిందని చెబుతారు. ఎరుపు రంగులో ఉండే రేగు పండ్లను సూర్యుడికి ప్రతీకగా భావిస్తారు. అలా ఆదిత్యుడి ఆశీస్సులు పిల్లలకు లభిస్తాయని భోగిపండ్లు పోస్తారు.

## పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ నేతల దౌర్జన్యం.. కరీంనగర్ కలెక్టరేట్‌లో రసాభాసగా ముగిసిన సమీక్షా సమావేశం



కరీంనగర్ కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. రైతుల పక్షాన ప్రశ్నించినందుకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ నేతలు దౌర్జన్యానికి దిగారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆయన్ను పోలీసులు బలవంతంగా బయటకు లాక్కెళ్లారు. ఆదివారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ పథకాల గురించి చర్చ జరిగింది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా.. ఆయన్ను కౌశిక్ రెడ్డి నిలదీశారు. ఏ పార్టీ తరఫున మాట్లాడుతున్నావంటూ ప్రశ్నించారు. దళితులు, రైతుల పక్షాన కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. దీంతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహానికి గురయ్యారు. ఈ క్రమంలో పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య వాగ్వాదం నెలకొంది. అది కాస్త తోపులాటకు దారితీయడంతో కౌశిక్ రెడ్డిని పోలీసులు బలవంతంగా బయటకు తీసుకెళ్లారు. కాగా, బయటకు వచ్చిన అనంతరం పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేని అంటూ చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్ తరఫున మాట్లాడితే మేం చూస్తూ కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఏ పార్టీ అని అడిగితే దాడి చేసినట్టా అని నిలదీశారు. వందల మంది పోలీసులతో నన్ను లాక్కొచ్చారని చెప్పారు. కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన స్పష్టంచేశారు.

## మల్లన్న క్షేత్రంలో భక్తుల సందడి



**చేర్యాల, జనవరి 12 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆదివారం భక్త జనులతో కిటకిటలాడింది. శనివారం సాయంత్రం కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ప్రైవేటు, ఆలయ నిర్వహణలో ఉన్న దాతల గదులను అద్దెకు తీసుకుని రాత్రికి బస చేశారు. అనంతరం ఆదివారం వేకువ జామునే నిద్రలేచి కోనేటిలో పవిత్రంగా స్నానాలు ఆచరించారు. స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశ ఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు తదితర మొక్కులు తీర్చుకోవడంతో పాటు కోరికలు తీర్చాలని స్వామి వారిని వేడుకున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు తయారు చేసి కొండ పైన ఉన్న ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. మరి కొందరు రాతి గీరల వద్ద ప్రదక్షణలు, కొడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టి తమ కోరికలు తీర్చాలని స్వామి వారిని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రామాంజనేయులు, ఏఈవో బుద్ది శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# అవిసె గింజలతో ఆరోగ్యమే కాదు !



అవిసె గింజలు ఆరోగ్యానికి ఎంతో మంచిదని మనందరికీ తెలిసిందే. అందుకే ఇటీవలి కాలంలో వీటి వినియోగం బాగా పెరిగింది. అవిసె గింజలు ఆరోగ్యానికి కావాల్సిన మంచి పౌష్టిక విలువలను కలిగి ఉంటాయి. ఇవి చర్మ సౌందర్యానికి కూడా మేలు చేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మెరిసే చర్మం కోసం అవిసె గింజలతో ఫేస్ ప్యాక్ ప్రయత్నించండి. ఇది అనేక చర్మ సమస్యలను తగ్గిస్తుందని చెబుతున్నారు. ఫ్లాక్‌సీడ్స్ ఫేస్‌ప్యాక్‌తో చర్మం మెరిసిపోవడమే కాకుండా డార్క్ స్పాట్స్, పిగ్మెంటేషన్ తగ్గుతుంది. అవిసె గింజలు ఆరోగ్యానికి కాదు అందానికి కూడా అద్భుతంగా పనిచేస్తాయి. ఇందులో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్య, సౌందర్యానికీ సహాయపడతాయి. ఇవి చర్మానికి తగినంత తేమను అందించి చర్మాన్ని కోమలంగా మారుస్తాయి. చర్మకణాలలో పేరుకుపోయిన మురికిని తొలగించి చర్మాన్ని తాజాగా ఉంచుతుంది. చర్మం పై మొటిమలు, మచ్చలు, ముడతలను తగ్గించి చర్మ నిగారింపును పెంచుతాయి. కెమికల్ ఫేషియల్ చేసుకునే బదులు ఇంట్లోనే నేచురల్ అండ్ కెమికల్ ఫ్రీ ఫేషియల్ చేయించుకోవడం మంచిది. ఇందుకోసం ఒక చెంచా అవిసె గింజలను నీటిలో నానబెట్టి, ముఖంపై సున్నితంగా అప్లై చేసి 2-3 నిమిషాల పాటు మసాజ్ చేసుకోవాలి.. ఇది చర్మాన్ని లోతుగా శుభ్రపరుస్తుంది. ముఖంలోని మురికిని తొలగిస్తుంది. అవిసె గింజల పొడిలో కొద్దిగా పెరుగు కలిపి స్క్రబ్‌లా తయారు చేసుకోవాలి. ఈ స్క్రబ్‌ను ముఖంపై సున్నితంగా అప్లై చేసి వృత్తాకారంలో మసాజ్ చేసుకోవాలి. దీని వాడకంతో డెడ్ స్కిన్ తొలగిపోయి చర్మం మృదువుగా కనిపిస్తుంది. అవిసె గింజలతో మరో విధంగా కూడా అందాన్ని పెంచుకోవచ్చు.. ఇందుకోసం ఒక పాత్రలో వేడి నీటిని తీసుకుని అందులో అవిసె గింజలను వేయాలి. ఆ వేడినీటి నుండి వచ్చే ఆవిరిని ముఖానికి పట్టించాలి. ఇది చర్మ రంధ్రాలను తెరుచుకునేలా చేస్తుంది. చర్మాన్ని లోతుగా శుభ్రపరుస్తుంది. ఫేస్ మాస్క్ కూడా తయారు చేసుకోవచ్చు..ఇందుకోసం ఫ్లాక్స్ సీడ్స్ జెల్‌లో తేనె, కొంచెం రోజ్ వాటర్ కలపాలి. దీన్ని ముఖానికి బాగా పట్టించి 15 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఈ మాస్క్ చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. చర్మాన్ని బిగుతుగా చేస్తుంది. ముఖానికి నేచురల్ గ్లో ఇస్తుంది. ఫ్లాక్స్ సీడ్స్ ఫేషియల్ ముఖానికి మంచి టోనింగ్‌గా పనిచేస్తుంది. దీని కోసం ఫ్లాక్స్ సీడ్స్ నీటిని స్ప్రే బాటిల్‌లో నింపి ముఖంపై స్ప్రే చేయాలి. ఇది చర్మాన్ని చల్లబరుస్తుంది. తెరుచుకున్న రంధ్రాలను మూసివేస్తుంది. చర్మాన్ని తాజాగా ఉంచుతుంది.

# షుగర్ ఉన్నవాళ్లు మటన్ తినొచ్చా..



భారత దేశంలో ప్రతీ ఐదుగురిలో ఇద్దరికి ఖచ్చితంగా షుగర్ వ్యాధి అనేది ఉంటుంది. లైఫ్ స్టైల్‌లో మార్పులు, ఆహారపు అలవాట్లలో మార్పుల కారణంగా డయాబెటీస్ అనేది ఉంటుంది. మధు మేహం ఉన్నవారు తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ఈ వ్యాధి అస్సలు కంట్రోల్ అవ్వదు. ప్రస్తుత కాలంలో చాలా మంది అనేక అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. వీటిల్లో డయాబెటీస్ కూడా ఒకటి. షుగర్ వ్యాధి అనేది దీర్ఘకాలిక వ్యాధి. ఒక్కసారి వచ్చిందంటే జీవితాంతం బాధ పడుతూ ఉండాల్సిందే. ఈ వ్యాధికి ఇంకా సరైన మందు లేదు. కేవలం ఆహారంతో మాత్రమే కంట్రోల్ చేసుకోవాలి. షుగర్ ఉన్నవారు ఆహారం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. దీని వలన రక్తంలో షుగర్ లెవల్స్ అనేవి పెరగకుండా ఉంటాయి. ఇలా డయాబెటీస్ వచ్చిన వాళ్లు మటన్‌కి కూడా దూరంగా ఉండాల్సిందే. ఎందుకంటే మటన్‌లో శాచురేటెడ్ ఫ్యాట్ ఉంటుంది. దీని వలన షుగర్ లెవల్స్ అనేవి మరింతగా పెరుగుతాయి. మటన్ శరీరంలో బ్యాడ్ కొలెస్ట్రాల్‌ని పెంచుతుంది. కాబట్టి ఎలాంటి వ్యాధి లేనివాళ్లు అయినా మటన్ తక్కువ మోతాదులోనే తీసుకుంటేనే ఆరోగ్యం. షుగర్ వచ్చినవాళ్లు మటన్‌కి బదులు చికెన్, చేపలు తినవచ్చు. ఇవి కూడా తక్కువ మోతాదులో తీసుకోవాలి. లేదంటే షుగర్ లెవల్స్ పెరుగుతాయి. డయాబెటీస్ ఉన్నవారు నాన్ వెజ్ తక్కువగా తీసుకోవాలి. కూరగాయలు, పండ్లు, ఆకు కూరలు ఇవి కూడా మితంగా తీసుకుంటూ ఉండే మధుమేహాన్ని కంట్రోల్ చేసుకోవచ్చు. అంతే కాదు ఇవి శరీరానికి శక్తిని కూడా ఇస్తాయి. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామాలు చేసినా షుగర్‌ని కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు.

# ఉదయాన్నే నానబెట్టిన అంజీర్ తింటే ఏమవుతుంది?



అంజీర లేదా అత్తి పండు. ఇది ఒక డ్రై ఫ్రూట్.. దీనిని ఏ సీజన్‌లోనైనా తినడానికి అనువైనది. తాజా అత్తిపండ్లు తినేందుకు మృదువైన, స్ఫుటమైన రుచిని కలిగి ఉంటాయి.. దీని ప్రత్యేకమైన ఆకృతి, తియ్యదనంతో తినేందుకు రుచికరంగా ఉండటమే కాదు..ఆరోగ్యపరంగా అనేక వ్యాధులను నివారిస్తుంది. ఈ అత్తి పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే వాటిని తినకుండా వుండరు. ఎండిన అంజీర పండ్లను నీటిలో నానబెట్టి తింటే రెట్టింపు ఫలితాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అంజీర పండ్లను తరచూ తీసుకోవటం వల్ల రక్తపోటు, వృద్ధాప్యాన్ని నియంత్రిస్తుంది. అత్తి పండ్లు బరువు నిర్వహణలో సహాయపడుతాయి. గుండెకి మేలు చేసే ఆరోగ్యకరమైన ఆహారం అంజీర. అంజీర క్యాన్సర్ వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. అంజీర రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది కనుక షుగర్ వ్యాధిగ్రస్తులు తినవచ్చు. అంజీర ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అంజీర పునరుత్పత్తి వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకం సమస్య వున్నవారు అత్తి పండ్లను తింటే సమస్య తగ్గుతుంది. అంజీర పండు తింటే మూత్రపిండాల్లో రాళ్లను కరిగిస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు వీటిని కొద్ది మొత్తంలో తినవచ్చు. వీటివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా తగ్గుతాయి. అంజీర్‌లో జింక్, మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇక స్త్రీలలో సంతానోత్పత్తిని పెంచడంలోనూ అంజీర్ హెల్ప్ చేస్తుంది. మెనోపాజ్ తర్వాత ఎదురయ్యే చాలా సమస్యలను దూరం చేస్తాయి. ముఖ్యంగా నానబెట్టిన అంజీర్ పండ్లని తినడం వల్ల శరీరంలో జరిగే హార్మోన్ల మార్పులకి చాలా మంచిది. అంజీర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. పొటాషియం బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్‌ని నియంత్రించడంలో హెల్ప్ చేస్తుంది. అంతేకాదు, ఇందులోని ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్, ఫినాల్ గుండె ఆరోగ్యానికి మంచిది. అంజీర పండ్లని నానబెట్టి ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినాలి. అలాగే, ఆ నీటిని తాగితే శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. ఇది చర్మాన్ని కాంతివంతం చేస్తుంది. చర్మ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు సి, విటమిన్ ఇ, విటమిన్ ఎ కూడా ఉన్నాయి. అంజీర్ పండ్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. దీనివల్ల చర్మం యవ్వనంగా, ప్రకాశవంతంగా కనిపిస్తుంది.



# బెల్లంతో చేసిన లడ్డూలు ఆరోగ్యమా?

చలికాలంలో నువ్వులు, బెల్లంతో చేసిన లడ్డూలను తింటే మేలు జరుగుతుంది. ఇది శరీరంలో వేడిని నిర్వహించి, జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. చలికాలంలో నువ్వులు, బెల్లం తినడం వల్ల చర్మం, జుట్టుకు చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది జుట్టులో మెరుపును కాపాడుతుంది. వృద్ధాప్యాన్ని కూడా దూరం చేస్తుంది. శీతాకాలంలో ప్రజలు ఎక్కువగా సీజనల్ వ్యాధుల బారినపడుతుంటారు. తరచూ జలుబు, దగ్గు, గొంతు నొప్పి, గొంతులో గరగర వంటివి వెంటాడుతుంటాయి. అయితే, ఇలాంటి సమస్యల బారిన పడకుండా ఉండాలంటే..శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం మందపాటి దుస్తులు వేసుకుంటే సరిపోదు. శరీరానికి అంతర్గతంగా కూడా వేడిని అందించాల్సిన అవసరం ఉంది. దీని కోసం, నువ్వులు తినడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయని ఆయుర్వేద ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ఇవి శరీరాన్ని లోపల నుంచి వేడిగా మారుస్తుంది. కాబట్టి మీరు మీ ఆహారంలో తెల్ల నువ్వులను చలికాలంలో కచ్చితంగా చేర్చుకోవాలి. నువ్వులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరం లోపలి నుంచి వెచ్చగా ఉంటుంది. బెల్లంలో కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ ఉంటాయి. అదే సమయంలో, నువ్వులు ఆరోగ్యానికి మేలు చేసే కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌తో పాటు ప్రోటీన్, ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చలికాలంలో నువ్వులు, బెల్లం మిశ్రమం జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. ఇది తగినంత మొత్తంలో ఫైబర్‌ను అందిస్తుంది. దాంతో జీర్ణ సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. ఈ రెండింటిలోనూ ఐరన్ తగినంత పరిమాణంలో లభిస్తుంది. నువ్వులు, బెల్లం తినడం వల్ల రక్తహీనత తొలగిపోతుంది. రక్తహీనత ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నువ్వులలో మెగ్నీషియం తగినంత పరిమాణంలో ఉంటుంది. దీన్ని తినడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చలికాలంలో నువ్వులు, బెల్లంతో చేసిన లడ్డూలను తింటే మేలు జరుగుతుంది. ఇది శరీరంలో వేడిని నిర్వహించి, జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. చలికాలంలో నువ్వులు, బెల్లం తినడం వల్ల చర్మం, జుట్టుకు చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది జుట్టులో మెరుపును కాపాడుతుంది. వృద్ధాప్యాన్ని కూడా దూరం చేస్తుంది.

## బిజినెస్

# రిలయన్స్.. హెచ్‌డీఎఫ్సీ బ్యాంకులకు భారీ నష్టం

## టాప్-10లో ఐదు సంస్థల ఎం-క్యాప్ రూ.1.85 లక్షల కోట్లు లాస్!




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లలో టాప్-10 సంస్థల్లో టాప్-5 సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.85 లక్షల కోట్లు కోల్పోయాయి. వాటిల్లో అత్యధికంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు నష్టపోయింది. దేశీయ స్టాక్ మార్కెట్లలో బలహీన ధోరణులు నెలకొనడంతో బీఎస్ఈ-లిస్టెడ్ కంపెనీల్లోని టాప్-10 సంస్థలకు ఐదు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,85, 952.31 కోట్లు కోల్పోయింది. గతవారం బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 1844.2 పాయింట్లు నష్టపోయింది. మరోవైపు, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ-50 573.25 పాయింట్లు పుంజుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్సీ బ్యాంకు, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయాయి. మరోవైపు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), భారతీ ఎయిర్ టెల్, ఇన్ఫోసిస్, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్)తోపాటు తాజాగా టాప్-10లో చేరిన హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ లాభాలతో ముగిశాయి. హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.70,479. 23 కోట్లు నష్టపోయి రూ.12,67,440.61 కోట్లకు చేరుకున్నది. కోల్‌కతా కేంద్రంగా పని చేస్తున్న ఐటీసీ సంస్థ ఎం- క్యాప్ రూ.46,481 కోట్లు కోల్పోయి రూ.5,56, 583. 44 కోట్లకు చేరుకున్నది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 44,935.46 కోట్లు నష్టంతో రూ.6,63,233.14 కోట్ల వద్ద స్థిర పడింది. మరోవైపు, రిలయన్స్ ఎం-క్యాప్ రూ.12,179.13 కోట్లు పతనంతో రూ.16,81,194.35 క్లోకు చేరుకున్నది. ఐసీఐసీఐ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.11,877.49 కోట్లు పతనమై రూ.8,81,501.01 కోట్లకు పరిమితమైంది.

మరోవైపు, టీసీఎస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 60,168.79 కోట్లు వృద్ధి చెంది రూ.15,43,313.32 కోట్లకు పెరిగింది. డిసెంబర్ త్రైమాసికంలో టీసీఎస్ నికర లాభం రూ.12,380 కోట్లు (11.95శాతం) వచ్చింది. దీంతో శుక్రవారం టీసీఎస్ వాటా దాదాపు ఆరు శాతం పెరిగింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఎం-క్యాప్ రూ.13,120.58 కోట్లు పెరిగి రూ.5,41,539.01 కోట్లకు చేరుకున్నది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.11,792.44 కోట్ల నుంచి రూ.8,16,6 26.78 కోట్లకు పెరిగింది. భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.8,999.41 కోట్లు వృద్ధి చెంది రూ.9,19,933.99 కోట్లకు చేరుకుంది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.8,564.26 కోట్లు పుంజుకుని రూ.5,73,758.44 కోట్ల వద్ద స్థిర పడింది. గత వారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎస్బీఐ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ, హెచ్‌సీఎల్ టెక్ నిలిచాయి.

### ఎన్ని గంటలనేది కాదు..
### ఉద్యోగుల పని గంటలపై అదిరిపోయే
### కౌంటర్ ఇచ్చిన ఆనంద్ మహీంద్రా



ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఉద్యోగుల పని గంటలపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఆన్‌లైన్ వేదికగా విస్తృత చర్చలు, ప్రజల ఆగ్రహాన్ని రేకెత్తించేలా చేశాయి. సోషల్ మీడియాలో ఆయన చేసిన వ్యాఖ్యలపై నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. ప్రముఖ నటి దీపిక పదుకొనె, ప్రముఖ వ్యాపారవేత్త హర్ష గోయెంక కూడా సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమేనంటూ కౌంటర్ ఇచ్చారు. గతంలో ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ నారాయణ మూర్తి కూడా వారానికి 70 గంటల పాటు పనిచేయాలని చెప్పిన మాటలు కూడా ప్రజల్లో చర్చకు దారి తీశాయి. ప్రస్తుతం ఈ అంశంపై తీవ్రస్థాయిలోనే చర్చ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆనంద్ గ్రూప్స్ ఛైర్మన్.. ఆనంద్ మహీంద్రా స్పందించారు. అసలు సమస్య ఎన్ని గంటలు పని చేశారనేది కాదు.. అవుట్ పుట్ నాణ్యత ముఖ్యమని అన్నారు. ఇది 40 గంటలు, 70 గంటలు లేదా 90 గంటలు కాదన్నారు. తాను పనిలో నాణ్యతను చూస్తానని.. పని సమయాన్ని కాదని పేర్కొన్నారు. ఈ మేరకు దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన విక్షిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2025లో ఆయన మాట్లాడారు. పనిలో క్వాంటిటీ లేకపోయినా క్వాలిటీ ఉండాలని చెప్పారు. పని గంటల పరిమాణాన్ని నొక్కిచెప్పడం వల్ల జరుగుతున్న చర్చ తప్పు అని అన్నారు. ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రహ్మణ్యన్, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి ఇలాంటి వ్యాఖ్యలు చేసిన ఇతరులపై తనకు చాలా గౌరవం ఉందని చెప్పారు. కాబట్టి, తాను చెప్పిన మాటలను వారు తప్పుగా భావించవద్దు అన్నారు.. కానీ తాను ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను అంటూ..పని గంటల చర్చ తప్పుడు దిశగా వెళ్తోందని తాను భావిస్తున్నట్టుగా యవతకు పిలుపునిచ్చారు ఆనంద్ మహీంద్రా. “నా ఉద్దేశ్యం ఏమిటంటే, మనం పని నాణ్యతపై దృష్టి పెట్టాలి, పని పరిమాణంపై కాదు. కాబట్టి ఇది 48, 40 గంటలు కాదు, 70 గంటలు కాదు, 90 గంటలు కాదు” అని ఆనంద్ మహీంద్రా చెప్పారు. ఇది వర్క్ అవుట్‌పుట్‌పై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. “10 గంటలు అయినా మీరు ఏమి అవుట్‌పుట్ చేస్తున్నారు? మీరు 10 గంటల్లో ప్రపంచాన్ని మార్చగలరు అని చెప్పారు.

# నగదు లావాదేవీలను తగ్గించండి.. లేదంటే జేబుకు చిల్లే!



దేశంలో ఇప్పటికీ డిజిటల్ లావాదేవీల కంటే నగదు లావాదేవీలే ఎక్కువగా జరుగుతున్నాయి. అందుకే ప్రజలను డిజిటల్ లావాదేవీల వైపు మళ్లించడానికి ఆదాయపన్ను శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. పెద్ద మొత్తంలో జరిగే నగదు లావాదేవీలపై ఆంక్షలు విధించింది. కొన్ని రకాల నగదు లావాదేవీలపై ఏకంగా 100 శాతం వరకు పెనాల్టీ విధించనున్నట్లు తెలిపింది. ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 269%ూ% సహా మరికొన్ని సెక్షన్ల కింద పరిమితికి మించి నగదు లావాదేవీలు చేస్తే నోటీసులతో పాటు పెనాల్టీ పడే అవకాశం ఉంది. ఇప్పుడు 2025-26 సంవత్సరానికి సంబంధించి జూలై 31లోగా ఆదాయపుపన్ను రిటర్న్ ఫైలింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో 100 శాతం వరకు పెనాల్టీ పడే అవకాశం ఉన్న నగదు లావాదేవీల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. లోన్‌లు, డిపాజిట్‌లు, అడ్వాన్స్‌లు ఇవ్వడం లాంటి వాటి కోసం రూ.20 వేల కంటే ఎక్కువ నగదును ట్రాన్స్‌ఫర్ చేయకూడదు. ఒకవేళ అలాచేస్తే సెక్షన్ 269%ూ% కింద అంతే మొత్తం పెనాల్టీ పడుతుంది.

2. బ్యాంకు నుంచి ఒకే రోజు రూ.2 లక్షలకు మించి నగదును తీసుకోవడానికి వీల్లేదు. సెక్షన్ 269%ూ% ప్రకారం రూ.2 లక్షలకు మించి నగదును తీసుకుంటే అంతే మొత్తంలో జరిమానా పడే ఛాన్స్ ఉంది.

3. లోన్లు, డిపాజిట్ల కింద తీసుకున్న మొత్తాన్ని తిరిగి చెల్లించేటప్పుడు రూ.20 వేల వరకే నగదు రూపంలో చెల్లించవచ్చు. అంతకు మించి చేస్తే సెక్షన్ 269%ు% ప్రకారం 100 శాతం పెనాల్టీ పడుతుంది.

4. వ్యాపారానికి సంబంధించిన నగదు లావాదేవీలను రూ.10 వేలకు మించి చేయకూడదు. రూ.10 వేలకు మించి నగదు లావాదేవీలు చేస్తే సెక్షన్ 40%ూ%(3) ప్రకారం పెనాల్టీ పడే ఛాన్స్ ఉంది.

5. ఐటీ యాక్ట్?, సెక్షన్ 80%+% ప్రకారం రూ.2 వేలకు మించి నగదు రూపంలో విరాళాలను తీసుకోకూడదు. అలాచేస్తే ఐటీ రిటర్న్? క్లెయిమ్ చేసుకోలేరు. పైగా పెనాల్టీ కట్టాల్సి వస్తుంది.

## స్పోర్ట్స్

# రాజ్‌కోట్ వన్డేలో చరిత్ర సృష్టించిన వుమెన్స్ టీమ్

## పరిమిత ఓవర్ల క్రికెట్‌లో భారీ స్కోర్ చేసిన టీమిండియా!




రాజ్‌కోట్ వేదికగా జరిగిన వన్డే మ్యాచ్‌లో భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. ఐర్లాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన రెండో మ్యాచ్‌లో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 370 పరుగులు చేసింది. ఇప్పటి వరకు వన్డేల్లో భారత్ సాధించిన అత్యధిక స్కోరు ఇదే. ఇంతకు ముందు 2017లో వడోదరలో ఇర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది. మహిళల వన్డేల్లో 15వ అత్యధిక స్కోరు కావడం విశేషం. మహిళల వన్డేల్లో అత్యధిక స్కోరు సాధించిన జట్టుగా న్యూజిలాండ్ నిలిచింది. 2018లో డబ్లిన్‌లో ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో నాలుగు వికెట్లు కోల్పోయి 491 పరుగులు చేసింది. వన్డేల్లో ఇప్పటి వరకు న్యూజిలాండ్ ఇప్పటి వరకు నాలుగు సార్లు అత్యధిక స్కోర్ సాధించింది. ఇక ఐర్లాండ్‌తో జరిగిన వన్డేలో కెప్టెన్ స్మృతి మంధాన టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. మంధాన, ప్రతీక జోడి టీమిండియాకు మంచి ఆరంభాన్ని ఇచ్చింది. ఇద్దరు కలిసి తొలి వికెట్‌కు 156 పరుగులు జోడించారు. మంధాన 54 బంతుల్లో 10 ఫోర్లు, రెండు సిక్సర్లతో 73 పరుగులు, ప్రతీక 61 బంతుల్లో 8 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 67 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. ఆ తర్వాత హార్లీన్ డియోల్ కూడా అర్ధ సెంచరీ చేసింది. ఆమె 84 బంతుల్లో 12 ఫోర్లతో 89 పరుగులు చేసింది. జెమీమా 91 బంతుల్లో 12 ఫోర్లతో 102 పరుగులు చేసింది. అంతర్జాతీయ క్రికెట్ మహిళల వన్డేలో జెమీమాకు ఇది తొలి సెంచరీ. రిచా ఘోష్ ఐదు బంతుల్లో 10 పరుగులు చేసి అవుట్ అయ్యింది. తేజల్ హసబ్నిస్, సయాలి సత్ఘారే చెరో రెండు పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. ఐర్లాండ్ తరఫున ఓర్లా ప్రెండర్‌గాస్ట్, అర్లీన్ కెల్లీ చెరో రెండు వికెట్లు, జార్జినా డెంప్సేకు ఒక వికెట్ దక్కింది.

### కొంచెం ఊపిరితీసుకోనివ్వండి..!
### గంభీర్‌కు అండగా దినేశ్ కార్తీక్




భారత జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై ఇటీవల మాజీలతో పాటు అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. న్యూజిలాండ్‌తో స్వదేశంలో టెస్ట్ సిరీస్ పాలైంది. ఆ తర్వాత ఆస్ట్రేలియాలో టీమిండియా ఘోరంగా ఓడిపోయిన విషయం తెలిసిందే. గౌతమ్ గంభీర్‌కు టీమిండియా మాజీ ఆటగాడు దినేశ్ కార్తీక్ మద్దతు ప్రకటించాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జట్టులోని ఆటగాళ్లతో సంతోషంగా ఉన్నాడా? లేదా అనేది కోచ్ అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. గంభీర్ పర్యవేక్షలో టీమిండియా రెండు కీలక టెస్టు సిరీస్‌లను కోల్పోయి.. ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ నుంచి వైదొలిగింది. అయితే, వరుస ఓటములను మరిచిపోయి ముందుకు సాగాలని సూచించాడు. కోచ్‌ను ప్రశాంతంగా ఊపిరి పీల్చుకోనివ్వాలని సూచించారు. కష్ట సమయాల్లో బాధ్యతలు తీసుకున్నాడని.. కొంచెం సమయం ప్రశాంతంగా ఊపిరి పీల్చుకోనివ్వాలని చెప్పాడు. హెడ్‌కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవీకాలం విజయవంతంగా ముగిసిందని.. ద్రవిడ్ ప్లేస్‌లోకి రావడం అంత తేలికైన విషయం కాదని కార్తీక్ పేర్కొన్నాడు. గంభీర్ సైతం విజయం సాధించాడని దినేశ్ కార్తీక్ పేర్కొన్నాడు. టీ20 సిరీస్‌లో జట్టు విజయం సాధించిందని గుర్తు చేశాడు. యువ ఆటగాళ్లతో కలిసి పని చేశాడని.. గంభీర్‌కు ఆ సామర్థ్యం ఉందని తాను ఖచ్చితంగా చెప్పగలనని చెప్పాడు. టెస్టుల్లో కష్టకాలం ఉందని.. ప్రస్తుత ఆటగాళ్లతో సంతోషంగా ఉన్నాడా? లేదా? అనేది కీలకమని.. గంభీర్ ఆటగాళ్లను నిర్ణయాలు తీసుకునేలా ప్రభావితం చేయగలడా? టెస్ట్ జట్టు ఎలా ఉండాలి.. దానికి ఈ ఆటగాళ్లు సరిపోతారా? అన్నదానిపై అతని ఐడియాలజీ ఏంటీ?.. కాకపోతే ముందుకు సాగేందుకు ఉత్తమ మార్గం ఏంటో స్పష్టంగా గుర్తించాలని చెప్పాడు. శనివారం జరిగిన సమావేశంలో బీసీసీఐ ఆస్ట్రేలియా పర్యటనపై సమీక్షించిందని.. ఈ భేటీ రెండుగంటలకుపైగా కొనసాగిందని సమాచారం. ఈ సమావేశంలో కెప్టెన్ రోహిత్, కోచ్ గంభీర్ హాజరయ్యారు. బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా పాల్గొన్నారు.

# చాంపియన్స్ ట్రోఫీకి జట్టును ప్రకటించిన బంగ్లాదేశ్





ఛాంపియన్స్ ట్రోఫీకి బంగ్లాదేశ్ జట్టును ఆదివారం ప్రకటించింది. జట్టుకు నజ్ముల్ హుస్సేన్ శాంటో కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. సీనియర్ ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్‌కు ఈ జట్టులో చోటు కల్పించలేదు. ఇటీవల బౌలింగ్ యాక్షన్ అనుమానాస్పదంగా ఉన్నది. ఐసీసీ ఎదుట బౌలింగ్ యాక్షన్‌ను నిరూపించుకునే వరకు బౌలింగ్ చేయలేదు. చెన్నైలోని రామచంద్ర సెంటర్ ఫర్ స్పోర్ట్స్ సైన్స్‌లో నిర్వహించిన పరీక్షల ఆధారంగా 37 ఏళ్ల బౌలర్‌ను ఇంగ్లాండ్, వేల్స్ క్రికెట్ బోర్డు పరిధిలోని పోటీల్లో బౌలింగ్ చేయకుండా సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఇక బంగ్లాదేశ్ జట్టు 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో సెమీ-ఫైనల్స్‌కు చేరుకుంది. ఆ జట్టులోని వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ముష్ఫికర్ రహీమ్, ఆల్ రౌండర్ మహ్మదుల్లా ఉన్నారు. పర్వేజ్ హుస్సేన్ ఎమోన్ తొలిసారి వన్డే జట్టులో చోటు దక్కించుకున్నాడు. అతను ఇప్పటి వరకు కేవలం ఏడు టీ20లు మాత్రమే ఆడాడు. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో అరంగేట్రం చేసిన ఫాస్ట్ బౌలర్ నహిద్ రాణా కూడా జట్టులో చోటు దక్కించుకున్నాడు.

**బంగ్లాదేశ్ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు**

నజ్ముల్ హుస్సేన్ శాంటో (కెప్టెన్), సౌమ్య సర్కార్, తంజిద్ హసన్, తౌహిద్ హృదయ్, ముష్ఫికర్ రహీమ్, మహ్మదుల్లా, జాకర్ అలీ, మెహదీ హసన్ మిరాజ్, రిషద్ హుస్సేన్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, పర్వేజ్ హుస్సేన్ ఎమోన్, నసుమ్ అహ్మద్, తంజిమ్ హసన్ సాకిబ్, నహిద్ రాణా.


# అనిల్ రావిపూడి దర్శకత్వంలో దళపతి విజయ్ 'భగవంత్ కేసరి' రీమేక్

గతేడాది గోట్ 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' సినిమాతో హిట్ అందుకున్న తమిళ అగ్ర నటుడు దళపతి విజయ్ ప్రస్తుతం హెచ్. వినోద్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. దళపతి 69 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో పూజ హెగ్డే కథానాయికగా నటిస్తుండగా.. ప్రేమలు బ్యూటీ మమితా బైజు కీలక పాత్రలో నటించబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్ తెలుగులో వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న బాలకృష్ణ భగవంత్ కేసరిని రీమేక్ చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే దీనిపై దర్శకుడు కూడా క్లారిటీ ఇస్తూ.. ఈ సినిమా భగవంత్ కేసరి రీమేక్ కాదని.. ఇది ఒక ఒరిజినల్ కథ అని.. విజయ్‌కి ఈ చిత్రం పక్కా మాస్ కమర్షియల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ అవుతుందని తెలిపాడు. ఇదిలావుంటే తాజాగా భగవంత్ కేసరి సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు తమిళ కామెడియన్, నటుడు వీటీవీ గణేష్. ఆయన మాట్లాడుతూ.. తమిళ అగ్ర నటుడు దళపతి విజయ్ భగవంత్ కేసరి సినిమాను 5 సార్లు చూసి తనకు బాగా నచ్చిందన్నారు. తన చివరి చిత్రంగా ఇది రీమేక్ చేయమని అనిల్ రావిపూడికి పిలిపించుకోగా.. అయితే ఈ ఆఫర్‌ని అనిల్ తిరస్కరించాడు. అందుకే ఈ సినిమా పట్టాలెక్కలేదు అంటూ గణేష్ చెప్పుకొచ్చాడు. దళపతి 69 సినిమాకు అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది.



# సంక్రాంతికి 'జైలర్ 2' స్పెషల్ గ్లింప్స్?

కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం జైలర్ రజనీకాంత్‌కి చాలా రోజుల తర్వాత ఒక కమర్శియల్ బ్లాక్‌బస్టర్‌ని అందించింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకి సీక్వెల్ తీయబోతున్నట్లు దర్శకుడు నెల్సన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమాకి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. జైలర్ 2 ప్రోమోను పొంగల్ కానుకగా విడుదల చేయనున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించిన షూట్‌ని కూడా డిసెంబర్‌లోనే మేకర్స్ కంప్లీట్ చేసినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# వెట్రిమారన్ చిత్రం.. డ్యూయల్ రోల్‌లో సూర్య.!

కంగువ సినిమాతో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చాడు నటుడు సూర్య. భారీ బడ్జెట్‌తో వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు సూర్య. ఆయన నటిస్తున్న చిత్రాలలో కార్తిక్ సుబ్బరాజ్ రెట్రో, అలాగే ఆర్జే బాలాజీ చిత్రాలతో పాటు వెట్రిమారన్ వాడివాసల్ ఉంది. ఇందులో రెట్రో సినిమా షూటింగ్ పూర్తి చేసుకోగా.. సూర్య కెరీర్‌లో 45 సినిమాగా వస్తున్న ఆర్జే బాలజీ చిత్రం అటు మైథాలాజీతో పాటు యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తుంది. అయితే ఈ రెండు సినిమాలు కాకుండా వెట్రి మారన్ దర్శకత్వంలో వస్తున్న వాడివాసల్ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. జల్లికట్టు నేపథ్యంలో వస్తున్న ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ సినిమాకి సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో సూర్య తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేయనున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాను వీ క్రియేషన్స్ పతాకంపై కలైపులి ఎస్ థాను నిర్మించనున్నారు.



# త్వరలోనే ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్

## ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌పై అప్‌డేట్ ఇచ్చిన నీల్ సతీమణి

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ఎన్టీఆర్‌నీల్ అంటూ రానున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31వ ప్రాజెక్ట్ ఇది పట్టాలెక్కబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తుందా ఎప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా అని అభిమానులతో పాటు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్‌ని పంచుకుంది దర్శకుడు ప్రశాంత్ నీల్ సతీమణి లిఖిత రెడ్డి. ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకోస్తూ.. వైట్ బోర్డు బయటకు వచ్చిందంటే ఆయన స్క్రిప్ట్ వర్క్ పూర్తి స్థాయిలో జరుగుతుందని మాకు తెలుసని అర్థం. ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ త్వరలోనే ప్రారంభమవుతుందని తెలిపింది. దీనికి రేరింగ్‌టురోర్, వర్క్‌ఫ్రమ్‌హోం అనే హ్యాష్‌ట్యాగ్స్‌లను లిఖిత రెడ్డి జత చేసింది. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది.







# పుష్ప రీలోడెడ్ గ్లింప్స్ రిలీజ్

అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్' సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బాహుబలి 2 రికార్డుతో పాటు బాలీవుడ్ అత్యధిక కలెక్షన్ల రికార్డును బద్దలుకొట్టిన ఈ చిత్రం రూ.2000 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ క్రమంలోనే పుష్ప 2 మేకర్స్ సినిమా లవర్స్‌కు గుడ్ న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో విడుదలకు ముందు డిలీట్ చేసిన 20 నిమిషాలను యాడ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ముందుగా జనవరి 11న యాడ్ చేద్దామనుకున్నా మేకర్స్ అనుకోని కారణాల వలన జనవరి 17కి వాయిదా వేసింది. తాజాగా 20 నిమిషాల డిలీటెడ్ సీన్స్‌కి సంబంధించిన ప్రోమోను విడుదల చేసింది చిత్రబృందం. ఈ డిలీటెడ్ సీన్స్‌లో పుష్ప ఎంట్రీ సీన్‌లో వచ్చిన ఫైట్‌లో వాటర్‌లో పడడంతో కట్ అయిన సీన్‌ను యాడ్ చేస్తుండగా.. దీనితో పాటు కన్నడ నటుడు తారక్ పొన్నప్పతో వచ్చే యాక్షన్ సీన్‌ని కూడా జత చేయబోతున్నట్లు తెలుస్తుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com